


ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | ఆదివారం 4-10-2026 | సంపుటి - 31 | సంచిక - 132 | రూ : 4 | పేజీలు: 8

ప్రజారవాణా
చేరువ చేయడమే లక్ష్యం

కామన్‌పాస్ ఆటో, క్యాబ్‌లకూ అనుసంధానించే యోచన: భట్టి



- **మెట్రో, ఆర్టీసీ బస్సులో మంత్రుల ప్రయాణం**

హైదరాబాద్: ప్రజలకు ప్రజారవాణాను మరింత చేరువ, సులభతరం చేయడం కోసమే కొత్తగా మెట్రోఆర్టీసీ కామన్ పాస్ తీసుకొచ్చినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. భవిష్యత్తులో ఆటో, క్యాబ్‌లకు కూడా ఈ కార్డును అనుసంధానించే ఆలోచన ఉన్నట్లు చెప్పారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, అజారుద్దీన్, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీగణేశ్, నవీన్‌యాదవ్‌లతో కలిసి కామన్‌పాస్‌తో శనివారం ఆయన ప్రజారవాణాలో ప్రయాణించారు. తొలుత బేగంపేట నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు మెట్రోరైలులో, అక్కడి నుంచి ఆర్టీసీ బస్సులో సచివాలయం వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా మెట్రో, బస్సులో **తరువాయి 2లో**



సైబర్‌స్పేస్‌లో
బాలలకు భద్రత...

- **అన్ని శాఖలూ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి**
- **పిల్లలు ఆన్‌లైన్‌లో ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు దృష్టి సారించాలి**
- **నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ దక్షిణాది సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**
- **పిల్లల న్యాయసేవలకు ఉమ్మడి సంకల్పం తీసుకుందామన్న కేంద్ర మంత్రి మేఘ్‌వాల్**

హైదరాబాద్: సైబర్ నేరాల నుంచి పిల్లలను రక్షించడం, వారికి న్యాయం అందేలా చూడటం లక్ష్యంగా సమగ్ర బాలల ఆన్‌లైన్ భద్రతా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని ప్రభుత్వ శాఖలను ఆదేశించారు. హైకోర్టు, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థలతో సంప్రదించి ఈ ప్రణాళికను రూపొందించాలన్నారు. సైబర్ నేరాల నుంచి పిల్లలను **తరువాయి 2లో**



సిగరెట్ పొగతో
భారత్‌కు పెనుముప్పు!

- **సెకండ్ హ్యాండ్ స్మోక్‌తో భారత్‌లో 3.25 లక్షల మరణాలు**
- **1990తో పోలిస్తే 50% పెరిగిన మృతుల సంఖ్య**
- **చైనా తర్వాత అత్యధికంగా ప్రభావితమైన దేశం భారతే**
- **మహిళలు, చిన్నారులపై తీవ్ర ప్రభావం చూపుతున్న పాసివ్ స్మోకింగ్**
- **100 శాతం పొగ రహిత ప్రాంతాలు అమలు చేయాలని నిపుణుల సూచన** **2లో**

ప్రభుత్వ భూముల విలువ
పెంపుపై దృష్టిసారించాలి



- **పర్యాటక రంగాన్ని కీలక ఆదాయ వనరుగా తీర్చిదిద్దాలి**
- **ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్: ప్రభుత్వ భూముల విలువ పెంపుపై దృష్టిపెట్టి.. పర్యాటక రంగాన్ని కీలక ఆదాయ వనరుగా తీర్చిదిద్దాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు సమగ్ర కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. శనివారం సచివాలయంలో ఆయన అధ్యక్షతన ప్రభుత్వ ఆదాయ వనరుల సమీకరణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎస్ సంజయ్ జాజు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భట్టి మాట్లాడుతూ ‘‘రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా ప్రభుత్వ భూములను సమర్థంగా వినియోగించుకోవడానికి వాటి విలువను పెంచడం, పెట్టుబడులకు **తరువాయి 2లో**

టీమిండియా గోల్డ్ మెడల్..
మోదీ అభినందనలు

- **ఆసియా క్రీడల పురుషుల క్రికెట్‌లో భారత్‌కు స్వర్ణ పతకం**
- **ఫైనల్లో పాకిస్థాన్‌పై 19 పరుగుల తేడాతో ఉత్కంఠభరిత విజయం**
- **వరుసగా రెండోసారి ఆసియా క్రీడల స్వర్ణాన్ని నిలబెట్టుకున్న టీమిండియా**
- **అద్భుత హాఫ్ సెంచరీలతో రాణించిన అభిషేక్ శర్మ, తిలక్ వర్మ**
- **విజేతగా నిలిచిన భారత జట్టును అభినందించిన ప్రధాని నరేంద్ర మోదీ** **2లో**





అమెరికా వీసా బాండ్ జాబితా
భారతీయులకు ఊరట

- **అమెరికా వీసా నిబంధనలను కఠినతరం చేసిన ప్రభుత్వం**
- **50 దేశాల పౌరులకు 20,000 డాలర్ల వరకు వీసా బాండ్**
- **ఈ జాబితా నుంచి భారత్‌కు పూర్తి మినహాయింపు**
- **బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్ దేశాలకు వర్తించనున్న నిబంధన**

అమెరికా ప్రభుత్వం బిజినెస్, టూరిస్ట్ వీసాల జారీ ప్రక్రియలో మార్పులు చేసింది. వీసా గడువు ముగిసినా దేశంలో **తరువాయి 2లో**

కాక్‌పిట్‌లో పైలట్‌పై
దాడి నిజమే : యూఏఈ

- **భారత పైలట్‌పై సహచరుడి దాడి.. యూఏఈ ప్రాసిక్యూటర్ల నిర్ధారణ**
- **అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు విమానాల్లో క్రాష్ యాక్స్ తప్పనిసరి** **2లో**



వాయుసేనకు సరికొత్త రెక్కలు..
114 రఫేల్ ఫైటర్లు సిద్ధం!

- **ఈ ఆర్థిక సంవత్సరం చివరినాటికి 114 యుద్ధ విమానాల ఒప్పందం ఖరారు**
- **రూ.3.25 లక్షల కోట్లతో ఫ్రాన్స్‌తో మరో రఫేల్ డీల్‌కు మార్గం సుగమం**
- **స్వదేశీ ఏఎంసీఏ ప్రాజెక్టు ఆలస్యమైతే ఇతర విమానాలనూ పరిశీలిస్తామన్న వాయుసేన**



2లో

- **దేశీయంగా ఫైటర్ జెట్ ఇంజన్‌ను తయారు చేయడమే కీలకమని స్పష్టీకరణ**
- **రఫేల్ ఒప్పందంతో పాటు స్వదేశీ తేజస్ కార్యక్రమం కూడా కొనసాగింపు**

సైబర్‌స్పేస్‌లో బాలలకు భద్రత

హైదరాబాద్: సైబర్ నేరాల నుంచి పిల్లలను రక్షించడం, వారికి న్యాయం అందేలా చూడటం లక్ష్యంగా సమగ్ర బాలల ఆన్‌లైన్ భద్రతా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నిప్రభుత్వ శాఖలను ఆదేశించారు. హైకోర్టు, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థలతో సంప్రదించి ఈ ప్రణాళికను రూపొందించాలన్నారు. సైబర్ నేరాల నుంచి పిల్లలను రక్షించడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సి ఉందన్నారు. అంతేగాకుండా పిల్లలు ఆన్‌లైన్‌లో ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు ప్రేమతో, ఆప్యాయతతో తెలుసుకుని మన పిల్లలను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. సైబర్‌స్పేస్‌లో పిల్లలకు న్యాయం అందించడం, ఆన్‌లైన్ భద్రత, రక్షణ వ్యవస్థలను సిద్ధం చేయడం అనే అంశాలపై హైదరాబాద్‌లో శనివారం ప్రారంభమైన జాతీయ న్యాయసేవాధికార సంస్థ దక్షిణ ప్రాంత సదస్సులో ముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ''పిల్లలు ఆన్‌లైన్‌లో ఎక్కువ సమయం గడుపుతున్నారు. ఇంటర్నెట్‌లో చిన్నారులు ఏం చేస్తున్నారన్న విషయం చాలా మంది తల్లిదండ్రులకు తెలియడంలేదు. ఇంటర్నెట్, కృత్రిమ మేధతో ఎన్నో ప్రయోజనాలున్నాయి. పిల్లలు అమాయకులు. ఏ ఆన్‌లైన్ సమాచారం నకిలీదో...ఏది వాస్తవమైనదో గుర్తించే పరిణితి వారికి ఉండదు. పిల్లలు తెలియక చేసే పొరపాట్ల వల్ల ఎదురయ్యే పరిణామాలు ఒక్కోసారి తీవ్రంగా ఉంటాయి. వాటివల్ల పిల్లలతో పాటు వారి కుటుంబాలు, సమాజానికి హాని కలగవచ్చు.

మనముందు కీలక ప్రశ్నలు

పిల్లలకు వ్యతిరేకంగా జరిగే సైబర్ నేరాలను ఎలా అడ్డుకోవాలి, వారికి రక్షణ ఎలా కల్పించాలి, న్యాయం ఎలా చేయాలన్నది మన ముందున్న కీలక ప్రశ్నలు. మహిళలు, పిల్లల రక్షణకు మా ప్రభుత్వం తొలి ప్రాధాన్యమిస్తోంది. ఇక్కడ చాలా మంచి సంస్థలున్నాయి. ఇందులో పోలీసు, భరోసా కేంద్రాలు, పిల్లల సంరక్షణ కేంద్రాలు, సంక్షేమ కమిటీలు, ప్రత్యేక కోర్టులు, న్యాయసేవాధికార సంస్థలు లాంటి వ్యవస్థలున్నాయి. అయితే ఇవన్నీ సమన్వయంతో పనిచేసి పిల్లల రక్షణకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలి. దేశంలోనే హైదరాబాద్‌లో మొదటి చైల్డ్‌ప్రెండ్లీ కోర్టు ఏర్పాటైంది. పాఠశాల విద్యాశాఖతో రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ అవగాహన ఒప్పందం కుదుర్చుకుని ఉపాధ్యాయులు,పిల్లల హక్కులపై అవగాహన కల్పిస్తోంది. ఇప్పటివరకు 3 వేల మంది పైగా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులకు శిక్షణ ఇచ్చింది. న్యాయం చేయడం అంటే కేవలం నిందితులను శిక్షించడమే కాదు... బాధితుడి జీవితాన్ని పునరుద్ధరించడం, వారి బాల్యాన్ని వెనక్కి తెచ్చి గౌరవంగా నిలబెట్టడం. లీగల్‌సర్వీసెస్ అథారిటీ కార్యక్రమాలు ప్రతి జిల్లాకు, గ్రామానికి చేరాలి. ఈ కార్యక్రమాల్లో తల్లిదండ్రులనూ భాగస్వాములను చేయాలి. తల్లిదండ్రులు, పిల్లలు సైబర్ నేరాలపై 1930, చైల్డ్‌హెల్ప్ కోసం 1098 నంబర్‌ను గుర్తుంచుకోవాలి. రెండ్రోజులపాటు సదస్సులో జరిగే చర్చలు కేవలం రాష్ట్రానికే కాకుండా దేశానికి మార్గదర్శకంగా ఉంటాయని ఆశిస్తున్నా'' అని సీఎం పేర్కొన్నారు.

*** మొబైల్ లోక్‌అదాలత్ వ్యాన్‌ల ప్రారంభం**

లీగల్ సర్వీసెస్ ఏర్పాటు చేసిన మొబైల్ లోక్‌అదాలత్ వ్యాన్‌లను సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులతో కలిసి ప్రారంభించారు. 'న్యాయరథం గడప ముంగిటకు న్యాయం' పేరుతో ఇవిసేవలందిస్తాయి.

కమిట్‌మెంట్ వాల్ ఆవిష్కరణ

పిల్లల భద్రత,గౌరవం,రక్షణ కల్పించడంలో భాగస్వాములందరి సమష్టి కృషి, సంకల్పానికి ప్రతీకగా నిలిచే 'కమిట్‌మెంట్ వాల్'ను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఒప్పంద కార్మికులకు న్యాయసేవలు కల్పించే పథకాన్ని కూడా సీఎం ప్రారంభించారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఆర్.మహదేవన్, జస్టిస్ ఆలోక్ అరాధే, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

టీమిండియా గోల్డ్ మెడల్..
మోదీ అభినందనలు

ఆసియా క్రీడల పురుషుల క్రికెట్‌లో భారత జట్టు మరోసారి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకోవడం తెలిసిందే. జపాన్‌లోని నిషిన్‌లో శనివారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై 19 పరుగుల తేడాతో విజయం సాధించింది.దీంతోవరుసగారెండోసారి ఆసియా క్రీడల్లో పసిడిని నిలబెట్టుకుని సత్తా చాటింది. ఈ అద్భుత విజయంపై ప్రధాని నరేంద్ర మోదీ భారత జట్టును అభినందించారు. ఇది దేశానికి ఎంతో ఆనందకరమైన సందర్భమని కొనియాడారు. "భారత్‌కు మళ్లీ స్వర్ణం దక్కింది! ఆసియా క్రీడల్లో టైటిల్ నిలబెట్టుకున్న మన పురుషుల క్రికెట్ జట్టుకు అభినందనలు. భవిష్యత్తులోనూ జట్టు సభ్యులు మరిన్ని విజయాలు సాధించాలి" అని ప్రధాని కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. అంతకుముందు, ఐసీసీ ఛైర్మన్ జై షా కూడా జట్టును అభినందిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ భారీ స్కోరు సాధించింది. అభిషేక్ శర్మ కేవలం 28 బంతుల్లో 61 పరుగులతో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. పాకిస్థాన్‌పై టీ20ల్లో ఒక భారత బ్యాటర్ చేసిన వేగవంతమైన అర్ధ సెంచరీ ఇదే. ఆ తర్వాత తిలక్ వర్మ 22 బంతుల్లోనే 51 పరుగులతో అజేయంగా నిలిచి స్కోరును పరుగులు పెట్టించాడు. వీరితో పాటు వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, శివమ్ దూబే కూడా రాణించడంతో భారత్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసింది. అనంతరం 212 పరుగుల లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ కూడా గట్టిగా పోరాడింది. ఆ జట్టు బ్యాటర్ హసన్ నవాజ్ 51 బంతుల్లో 96 పరుగులు చేసి ఒంటరి పోరాటం చేశాడు. ఒక దశలో పాకిస్థాన్ గెలుపు దిశగా సాగుతున్నట్లు కనిపించినా, భారత బౌలర్లు చివరిలో ఒత్తిడిని జయించారు. కీలక సమయంలో వికెట్లు తీసి మ్యాచ్‌ను అదుపులోకి తెచ్చుకున్నారు. చివరి బంతికి నవాజ్‌ను శివమ్ దూబే ఔట్ చేయడంతో పాకిస్థాన్ ఇన్నింగ్స్ 6 వికెట్ల నష్టానికి 192 పరుగుల వద్ద ముగిసింది. దీంతో భారత ఆటగాళ్లు సంబరాల్లో మునిగిపోయారు.

ప్రజారవాణా వేరువ చేయడమే లక్ష్యం

హైదరాబాద్: ప్రజలకు ప్రజారవాణాను మరింత చేరువ, సులభతరం చేయడం కోసమే కొత్తగా మెట్రో ఆర్టీసీ కామన్ పాస్ తీసుకొచ్చినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. భవిష్యత్తులో ఆటో, క్యాబ్‌లకు కూడా ఈ కార్డును అనుసంధానించే ఆలోచన ఉన్నట్లు చెప్పారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, అజారుద్దీన్, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీగణేశ్, నవీన్‌యాదవ్‌లతో కలిసి కామన్‌పాస్‌తో శనివారం ఆయన ప్రజారవాణాలో ప్రయాణించారు. తొలుత బేగంపేట నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు మెట్రోరైలులో, అక్కడి నుంచి ఆర్టీసీ బస్సులో సచివాలయం వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా మెట్రో, బస్సులో పలువురు ప్రయాణికులతో భట్టి ముచ్చటిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రత్యేకంగా మరో టికెట్ తీసుకోవాల్సిన అవసరం లేకపోవడం సౌకర్యంగా ఉందని ప్రయాణికులు తెలిపారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు మెట్రో స్టేషన్‌లో మంత్రులతో కలిసి భట్టి మాట్లాడుతూ.. కామన్‌పాస్ ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరమన్నారు. వివిధ రవాణా సాధనాల అనుసంధానంతో అంతరాయం లేని ప్రయాణ అనుభూతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

పాస్ ధరలను సమీక్షిస్తాం: మంత్రి పొన్నం

హైదరాబాద్‌లో ప్రజారవాణాను మరింత సౌకర్యంగా మార్చే లక్ష్యంతో మెట్రో ఆర్టీసీ కామన్ పాస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రోజువారీ, నెలవారీ కామన్ పాస్ ధరలు అధికంగా ఉన్నాయనే విషయాన్ని విలేకరులు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ప్రస్తుతం ప్రయోగాత్మకంగా ప్రారంభించామని, ప్రయాణికుల స్పందనను భట్టి కామన్ పాస్ ధరలను తప్పకుండా సమీక్షిస్తామన్నారు.

*** మెట్రో స్టేషన్‌లో మొరాయించిన ఎస్కలేటర్..**

బేగంపేట మెట్రోరైలు స్టేషన్‌లో మంత్రులు వెళ్తున్న ఎస్కలేటర్ పెద్ద శబ్దం చేస్తూ ఆగిపోయింది. ఆ శబ్దానికి అందరూ ఒక్కసారి ఉలిక్కిపడ్డారు.ఒకేసారి ఎక్కువ మంది ఎక్కడంతో ఎస్కలేటర్ మొరాయించింది. దీంతో మంత్రులు, అధికారులు ఎస్కలేటర్‌పై నడుచుకుంటూ స్టేషన్ ఫ్లాట్‌ఫాంకు చేరుకున్నారు. బేగంపేట నుంచే ప్రారంభమైన మెట్రోలో ప్రయాణించారు. తర్వాతి స్టేషన్ల నుంచి ప్రయాణికులను మెట్రోలోకి అనుమతించారు. కార్యక్రమంలో రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, ప్రభుత్వ సలహాదారు(పట్టణ రవాణామెట్రో) ఎన్వీఎస్‌రెడ్డి, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల విలువ పెంపుపై దృష్టిసారించాలి

హైదరాబాద్: ప్రభుత్వ భూముల విలువ పెంపుపై దృష్టిపెట్టి.. పర్యాటక రంగాన్ని కీలక ఆదాయ వనరుగా తీర్చిదిద్దాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు సమగ్ర కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. శనివారం సచివాలయంలో ఆయన అధ్యక్షతన ప్రభుత్వ ఆదాయ వనరుల సమీకరణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎస్ సంజయ్ జాజు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భట్టి మాట్లాడుతూ ''రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా ప్రభుత్వ భూములను సమర్థంగా వినియోగించుకోవడానికి వాటి విలువను పెంచడం, పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్నికల్పించడం,పర్యాటకరంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలపై దృష్టి సారించాలి. అదనపు ఆదాయ వనరులను గుర్తించడంతో పాటు పెట్టుబడులను ఆకర్షించే ప్రాజెక్టులను వేగంగా కార్యరూపంలోకి తేవాలి.

*** 7,080 సమగ్ర ప్రాజెక్టు నివేదికలు సిద్ధం చేయాలి**

ప్రభుత్వ ఆస్తులు, భూముల ద్వారా గరిష్ఠ ఆర్థిక ప్రయోజనం పొందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి. హిల్ట్ పాలసీలో ఎలాంటి అభ్యంతరాలు లేని భూములకు సంబంధించిన దరఖాస్తులను ప్రాధాన్యంతో పరిశీలించి త్వరితగతిన అనుమతులివ్వాలి. రాబోయే గ్లోబల్ సమిట్‌లో దేశ, విదేశీ పెట్టుబడిదారులకు తెలంగాణ పర్యాటక రంగంలోని అవకాశాలను సమగ్రంగా ప్రదర్శించేందుకు 7,080 సమగ్ర ప్రాజెక్టు నివేదికలు సిద్ధం చేయాలి. టైగర్ టూరిజం కార్యక్రమాలను వెంటనే ప్రారంభించాలి'' అని చెప్పారు. నిజాంసాగర్‌లోని నిజాం గెస్ట్‌హౌస్‌ను పర్యాటక అవసరాలకు వినియోగించే అంశాన్ని పరిశీలించాలని మంత్రి ఉత్తమ్ సూచించారు. రాష్ట్రంలోని చారిత్రక కోటలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు పీపీపీ విధానంలో దరఖాస్తులను ఆహ్వానించినట్లు అధికారులు తెలిపారు.

సిగరెట్ పొగతో
భారత్‌కు పెనుముప్పు!

సిగరెట్ తాగే వ్యక్తి వదిలిన పొగ గాలిలో కలిసిపోతుందని భావిస్తే పొరపాటే. అది పక్కనున్న వారి ఊపిరితిత్తుల్లోకి చేరి, వారి ప్రాణాలను నిశ్శబ్దంగా హరిస్తోంది. పొగ తాగే అలవాటు లేకపోయినా, ఇతరులు వదిలిన పొగను పీల్చడం (సెకండ్ హ్యాండ్ స్మోకింగ్ లేదా పాసివ్ స్మోకింగ్) వల్ల కలిగే నష్టం ఊహించిన దానికంటే చాలా తీవ్రంగా ఉందని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. ప్రతిష్ఠాత్మక 'ది లాన్సెట్ పబ్లిక్ హెల్త్' జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, కేవలం 2023 సంవత్సరంలోనే భారత్‌లో సుమారు 3.25 లక్షల మంది ఈ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. 1990లో ఈ సంఖ్య 2.17 లక్షలుగా ఉండగా, మూడు దశాబ్దాల్లో మరణాలు దాదాపు 50 శాతం పెరగడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని 'టొబాకో ఫ్రీ ఇండియా' సంస్థ అక్టోబర్ 2న నిర్వహించిన వెబినార్‌లో ఈ ఆందోళనకర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ చర్చలో పాల్గొన్న నీతి ఆయోగ్ మాజీ సభ్యుడు డాక్టర్ వీకే పాల్ మాట్లాడుతూ, భారత్‌లో పాసివ్ స్మోకింగ్ ప్రభావంపై కీలక వివరాలు పంచుకున్నారు. 1990లో దేశ జనాభాలో 43 శాతం మంది సెకండ్ హ్యాండ్ స్మోక్‌కు గురైతే, 2023 నాటికి అది 31కి తగ్గిందని తెలిపారు. అయితే, శాతంపరంగా తగ్గుదల కనిపించినా, దేశ జనాభా భారీగా పెరగడంతో బాధితుల సంఖ్య 37.5 కోట్ల నుంచి 44.4 కోట్లకు పెరిగిపోవడం అత్యంత ఆందోళన కలిగించే విషయం. ప్రపంచవ్యాప్తంగా సెకండ్ హ్యాండ్ స్మోక్ వల్ల ఏటా 17 లక్షల మంది చనిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిశ్శబ్ద మహమ్మారి కారణంగా పురుషులు, మహిళలు ఇద్దరూ తీవ్రంగా నష్టపోతున్నారు. 1990లో 1,13,400 మంది మహిళలు పాసివ్ స్మోకింగ్‌తో మరణించగా, 2023 నాటికి ఆ సంఖ్య 1,56,900కు చేరింది. అదే సమయంలో పురుషుల మరణాలు 1,04,300 నుంచి 1,68,700కు పెరిగాయి. ఈ మరణాల వల్ల దేశం ఏకంగా 9.28 మిలియన్ల 'డిసెబిలిటీ అడ్జస్టెడ్ లైఫ్ ఇయర్స్'ను, అంటే ప్రజలు ఆరోగ్యంగా గడపాల్సిన జీవితకాలాన్ని కోల్పోయింది. ప్రపంచంలో చైనా (49.2 కోట్లు) తర్వాత అత్యధికంగా 44.4 కోట్ల మంది బాధితులతో భారత్ రెండో స్థానంలో నిలవడం సమస్య తీవ్రతను స్పష్టం చేస్తోంది.

వాయుసేనకు సరికొత్త రెక్కలు.. 114 రఫేల్ ఫైటర్లు సిద్ధం!

భారత వాయుసేనను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం చారిత్రక అడుగులు వేస్తోంది. సుమారు రూ.3.25 లక్షల కోట్ల అంచనా వ్యయంతో 114 బహుళ ప్రయోజన యుద్ధ విమానాల (MRFA) కొనుగోలుకు సంబంధించిన మెగా ఒప్పందాన్ని ఈ ఆర్థిక సంవత్సరం చివరినాటికి ఖరారు చేసే అవకాశం ఉందని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ వెల్లడించారు. ఎయిర్ ఫోర్స్ డే సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు.దాదాపు రెండు దశాబ్దాల క్రితం ప్రారంభమైన ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే, ఇది దేశ రక్షణ రంగ చరిత్రలోనే అతిపెద్ద కొనుగోలు ఒప్పందంగా నిలుస్తుంది. ఫ్రాన్స్‌తో ప్రభుత్వాల మధ్య ఒప్పందం (ఫ్రేమ్‌వర్క్)లో భాగంగా ఈ డీల్‌ను ఖరారు చేయనున్నారు. ఈ ఒప్పందం పూర్తయితే, ఇప్పటికే భారత వాయుసేన వద్ద ఉన్న 36 రఫేల్, నౌకాదళం కోసం ఆర్డర్ చేసిన 26 రఫేల్ఎం జెట్‌లతో కలిపి మొత్తం రఫేల్ విమానాల సంఖ్య 176కి చేరుతుంది. ప్రస్తుతం ఈ భారీ ఒప్పందానికి సంబంధించి ధరల వివరాలు, ఇతర కీలక అంశాలపై చర్చలు జరుగుతున్నాయని ఎయిర్ చీఫ్ మార్షల్ తెలిపారు. వాయుసేనలో తగ్గిపోతున్న ఫైటర్ స్క్వాడ్రన్ల సంఖ్య ఆందోళన కలిగిస్తోందని, ఈ నేపథ్యంలో రాబోయే కొన్నేళ్లలో ఏటా కనీసం 36 నుంచి 40 విమానాలు అవసరమని ఏపీ సింగ్ స్పష్టం చేశారు. దేశ సైనిక శక్తిలో వాయుసేన సామర్థ్యం అత్యంత కీలకమని, అందుకే దాన్ని నిరంతరం పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు. ఆత్మనిర్భర్ భారత్ ప్రాముఖ్యతను వివరిస్తూ, దేశీయంగానే ఫైటర్ జెట్ ఇంజన్‌ను తయారు చేయాల్సిన ఆవశ్యకతను ఆయన గుర్తుచేశారు. "మనం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత సైనిక శక్తిగా మారాలి. యుద్ధ సన్నద్ధతకు స్వావలంబన చాలా ముఖ్యం" అని ఆయన అన్నారు. ఒకవేళ దేశీయంగా అభివృద్ధి చేస్తున్న అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ కార్యక్రమంలో జాప్యం జరిగితే,ప్రత్యామ్నాయంగా ఇతర విమానాలను పరిశీలించే అవకాశం ఉందని సంకేతాలిచ్చారు."రష్యా మాకు SU57 (స్టెల్త్) జెట్లను ఆఫర్ చేసింది, కానీ దానిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు" అని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఇటీవల రక్షణ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, ఈ రఫేల్ ఒప్పందం ద్వారా దేశంలో రెండో ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి వీలవుతుందని, తద్వారా రక్షణ ఉత్పత్తుల స్వదేశీకరణకు మరింత ఊతం లభిస్తుందని తెలిపారు.

కాక్‌పిట్‌లో పైలట్‌పై దాడి నిజమే

దుబాయ్ నుంచి టెల్ అవివ్ వెళుతున్న ఫ్లైదుబాయ్ విమానంలో భారత సంతతి పైలట్ స్మిత్ మచ్చర్‌పై కోపైలట్ హమామ్ అల్ హమామీ దాడికి పాల్పడిన విషయం ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. పైలట్ స్మిత్ మచ్చర్‌పై కోపైలట్ హమామ్ గొడ్డలితో దాడి చేశాడు. ఈ దాడిని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రాసిక్యూటర్లు శనివారం అధికారికంగా నిర్ధారించారు. విమానం కాక్‌పిట్‌లో ఉన్న 'క్రాష్ యాక్స్' (గొడ్డలి)తో కోపైలట్ ఈ దాడికి పాల్పడినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటన విమానయాన రంగంలో తీవ్ర కలకలం రేపింది. అంతర్జాతీయ విమానయాన నిబంధనల ప్రకారం, ప్రతి వాణిజ్య విమానంలోనూ అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు ఒక క్రాష్ యాక్స్ తప్పనిసరిగా ఉంటుంది. ప్రమాదాలు జరిగినప్పుడు విమానం నుంచి బయటపడేందుకు ఇది ఉపయోగపడుతుంది. 25 ఏళ్ల క్రితం అమెరికాలో జరిగిన 9/11 ఉగ్రదాడుల తర్వాత భద్రతా కారణాల దృష్ట్యా ఈ గొడ్డళ్లను ప్రయాణికుల క్యాబిన్ల నుంచి కాక్‌పిట్‌కు మార్చారు. ఇప్పుడు అదే గొడ్డలి పైలట్‌పై దాడికి ఆయుధంగా మారడం ఆందోళన కలిగిస్తోంది.

అమెరికా వీసా బాండ్ జాబితా భారతీయులకు ఊరట

అమెరికా ప్రభుత్వం బిజినెస్, టూరిస్ట్ వీసాల జారీ ప్రక్రియలో మార్పులు చేసింది. వీసా గడువు ముగిసినా దేశంలో అక్రమంగా నివసించే వారిని (ఓవర్‌స్టే) అరికట్టేందుకు 50 దేశాల పౌరులకు 'వీసా బాండ్' నిబంధనను తప్పనిసరి చేసింది. అయితే, ఈ జాబితా నుంచి భారత్‌కు మినహాయింపు ఇవ్వడం గమనార్హం. అమెరికా విదేశాంగ శాఖ శుక్రవారం విడుదల చేసిన కొత్త నిబంధనల ప్రకారం, జాబితాలో ఉన్న దేశాల పౌరులు బిజినెస్ (B1) లేదా టూరిస్ట్ (B2) వీసా కోసం దరఖాస్తు చేసుకుంటే, 10,000, 15,000, లేదా 20,000 డాలర్ల వరకు బాండ్ చెల్లించాల్సి ఉంటుంది. వీసా ఇంటర్వ్యూ సమయంలో కాన్సులర్ అధికారి బాండ్ మొత్తాన్ని నిర్ధారిస్తారు. ఈ జాబితాలో భారత్ పేరు లేనప్పటికీ, పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్ ఉన్నాయి. బంగ్లాదేశ్, నేపాల్‌కు జనవరి 21 నుంచి, భూటాన్‌కు జనవరి 1 నుంచి ఈ నిబంధన వర్తిస్తుందని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. వీరితో పాటు ఆఫ్రికా, కరేబియన్, మధ్య ఆసియా, పసిఫిక్ రీజియన్‌లోని పలు దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం (డీహెచ్ఎస్) ఇచ్చే ఓవర్‌స్టే నివేదికల ఆధారంగా ఈ దేశాలను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. కాన్సులర్ అధికారి సూచించిన తర్వాతే దరఖాస్తుదారులు ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ 'Pay.gov' ద్వారా బాండ్ చెల్లించాలని స్పష్టం చేశారు. దరఖాస్తుదారునితో పాటు వారి స్నేహితులు లేదా బంధువులు కూడా ఈ బాండ్‌ను చెల్లించే వెసులుబాటు ఉంది. వీసా షరతులను ఉల్లంఘించకపోతే బాండ్ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తారు. అయితే, బాండ్ చెల్లించినంత మాత్రాన వీసా వస్తుందన్న గ్యారెంటీ లేదని అధికారులు తేల్చి చెప్పారు. ఈ బాండ్ చెల్లించి వీసా పొందిన వారు కమర్షియల్ విమానాశ్రయాల ద్వారానే దేశంలోకి ప్రవేశించి, నిష్క్రమించాల్సి ఉంటుంది. చార్టర్ విమానాలు, భూమార్గం లేదా నౌకాశ్రయాల ద్వారా ప్రయాణించడానికి అనుమతి ఉండదు.

పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా ముఠా గుట్టురట్టు

*** విలేకరుల సమావేశంలో వెల్లడించిన డీఎస్పీ**



భూపాలపల్లి, (ప్రజాస్ఫూర్తి) : పేదలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా సేకరించి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ సంపత్‌రావు విలేకరుల సమావేశంలో వెల్లడించారు.డీఎస్పీ సంపత్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాపై పోలీసులు నిఘా పెట్టి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ప్రధాన నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా అక్రమ రవాణాకు సంబంధించిన పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు.ఈ వ్యవహారంలో మొత్తం 14 మంది నిందితులు ఉన్నట్లు పోలీసులు గుర్తించినట్లు డీఎస్పీ వెల్లడించారు. ప్రధాన నిందితుడిగా మొటకం శ్రీనివాస్ (32)ను గుర్తించినట్లు తెలిపారు. అతనితో పాటు మరికొందరు ఈ అక్రమ రవాణాలో భాగస్వాములుగా ఉన్నట్లు విచారణలో తేలిందన్నారు. సేకరించిన బియ్యాన్ని వాహనాల ద్వారా ఇతర ప్రాంతాల్లోని రైస్ మిల్లులకు తరలిస్తున్నట్లు తెలిపారు.

కిలోకు రూ.12 నుంచి రూ.28 వరకు

ఏజెంట్ల ద్వారా సేకరించిన పీడీఎస్ బియ్యాన్ని కిలోకు సుమారు రూ.12 చొప్పున కొనుగోలు చేసి, అనంతరం రైస్ మిల్లులకు తరలించి కిలోకు రూ.25 నుంచి రూ.28 వరకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ వ్యవహారంలో మధ్యవర్తులు, ఏజెంట్లకు కమిషన్లు చెల్లిస్తున్నట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు.నిందితుల ఫోన్ కాల్స్, బిల్లులు, ఇతర ఆధారాలను పరిశీలిస్తూ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ సంపత్‌రావు వెల్లడించారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ విలేకరుల సమావేశంలో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

పని దినాల్లోనే ఆర్సీ, డీఎల్ కార్డుల డెలివరీ

*** వాహనదారులకు ఆర్టీఏ భరోసా**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఎలాంటి పెండింగ్ ఆర్సీ,డీఎల్ కార్డులు లేవని,ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరిస్తున్నామని జిల్లా రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్ తెలిపారు. కార్యాలయం "స్పీడ్ డిస్పోజ్, ఎర్లీ డిస్పాచ్" లక్ష్యంతో పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. వాహనదారుల్లో చాలామంది తమకు ఆర్సీ,డీఎల్ కార్డులు అందలేదని ఆర్టీఏ కార్యాలయానికి వస్తున్నారని, అయితే ఇక్కడ ఎలాంటి పెండింగ్ లేదని ఆయన స్పష్టం చేశారు.ప్రతి ఆర్సీ, డీఎల్ కార్డును ఆధార్‌లో ఉన్న చిరునామాకు స్పీడ్ పోస్టు ద్వారా పంపిస్తున్నామని తెలిపారు.డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్ అయిన 7 పనిదినాల్లోపు కార్డు ఇంటికి చేరుతుందని, ఒకవేళ రాకపోతే ముందుగా సమీప పోస్టాఫీసులో విచారించాలని, ఆ తర్వాత కూడా అందకపోతే నేరుగా ఆర్టీఏ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

సేవలకు కాలపరిమితి ఇలా

1ఎల్ఎల్ఆర్ దరఖాస్తు ప్రక్రియ గంటలోపు పూర్తి 2 డీఎల్, ఆర్సీ కార్డులు 3 7 పనిదినాల్లో స్పీడ్ పోస్టు ద్వారా ఇంటికి. 4 కమర్షియల్ వాహనాల ఆర్సీ, పర్మిట్, ఎఫ్సీ అదే రోజు డెలివరీ.కమర్షియల్ వాహనాల పత్రాల కోసం వాహనదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రక్రియ పూర్తయిన వెంటనే అదే రోజు పత్రాలు అందజేస్తున్నామని తెలిపారు.

ప్రజా ప్రతినిధికి గౌరవం లేదా?

*** 22వ వార్డు కౌన్సిలర్ సద్ది నిషిత బుచ్చిరెడ్డి ఆవేదన**



మేడ్చల్,(ప్రజాస్ఫూర్తి): ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధిగా వార్డులో వీధి దీపాల సమస్యపై అధికారులను ప్రశ్నిస్తే సరైన స్పందన రావడం లేదని ఎల్లంపేట్ 22వ వార్డు కౌన్సిలర్ సద్ది నిషిత బుచ్చిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. లైట్లు ఏర్పాటు చేయాలని కమిషనర్‌ను అడిగితే గత ఆరు నెలలుగా తమ ప్రాంతం నుంచి పన్నులు వసూలు కాలేదని సమాధానం ఇచ్చారని తెలిపారు.పన్నుల వసూళ్లు బిల్ కలెక్టర్లు, వార్డు సిబ్బంది బాధ్యత అని, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. సమస్యపై గట్టిగా ప్రశ్నించగా 'వెళ్లిపోండి' అని సమాధానం ఇవ్వడం బాధ కలిగించిందన్నారు.ఏ సమస్యపై అడిగినా కింది స్థాయి సిబ్బందిని అడగాలని చెబుతున్నారని, మరి ప్రజాప్రతినిధులు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని ఆమె ప్రశ్నించారు. మున్సిపల్ సమావేశాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.ఎల్లంపేట మున్సిపాలిటీ ప్రజలందరిదని,ప్రజాప్రతినిధులతో అధికారులు గౌరవంగా వ్యవహరించాలని, వార్డుల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ సద్ది నిషిత బుచ్చిరెడ్డి కోరారు.

వయోవృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

*** జిల్లా కలెక్టర్ కె.హరిత**



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్ఫూర్తి: వయోవృద్ధుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వయోవృద్ధులు భావితరాలకు దిక్సూచిలాంటి వారని అన్నారు. జీవితంలో వారు ఎదుర్కొన్న ఒడిదుడుకులు, కుటుంబాన్ని నిలబెట్టేందుకు చేసిన కృషి, అనుభవాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. వయోవృద్ధులను గౌరవించడం మన సంస్కృతిలో భాగమని పేర్కొన్నారు.60 ఏళ్లు దాటిన వృద్ధ మహిళలు మహిళా సంఘాల్లో సభ్యులుగా చేరడం ద్వారా పరస్పర సహకారం, భరోసా పొందవచ్చని తెలిపారు. వ్యక్తిగత సమస్యలను గ్రూపు సభ్యులతో చర్చించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు, అవసరమైన సహాయం కోసం ఎల్డర్‌లైన్ టోల్‌ఫ్రీ నంబర్ 14567కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో భక్తిగీతాలు ఆలపించిన రాజేశ్వరి, భూదేవిని కలెక్టర్ శాలువాలతో సత్కరించారు. జిల్లా మహిళా సమాఖ్య సభ్యులు, డీపీఎంలు, ఏపీఎంలు, సెర్ప్ సిబ్బంది, వయోవృద్ధులు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యల పరిష్కారమే లక్ష్యం



మేడ్చల్, (ప్రజాస్ఫూర్తి): తెలంగాణ రాష్ట్ర బీజేపీ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడిగా కొండం ఆంజనేయులు ముదిరాజ్ నియమితులయ్యారు. రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు బస్వాపురం లక్ష్మీ నర్సయ్య జారీ చేసిన నియామక పత్రాన్ని బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు కొంపల్లి మోహన్ రెడ్డి అందజేశారు. గ్రామస్థాయి కార్యకర్తగా ప్రారంభమైన తన ప్రస్థానంలో పలు పార్టీ బాధ్యతలు నిర్వహించిన ఆంజనేయులు, రైతాంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రైతుల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణతో పాటు రైతులకు ప్రభుత్వ పథకాలు చేరేలా పనిచేస్తానని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి తలకు తీవ్రమైన గాయాలు

*** అత్యవసర మెదడు శస్త్ర చికిత్సతో రోగి ప్రాణాలు నిలబెట్టిన మలక్ పేట్ యశోదా వైద్యులు**



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా: తీవ్రమైన రోడ్డు ప్రమాదాల్లో తలకు బలమైన గాయం తగిలినప్పుడు మెదడులో రక్తస్రావం, వాపు ఏర్పడి పుర్రె లోపల ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉంటుంది. ఇటువంటి క్లిష్టమైన పరిస్థితుల్లో మెదడుపై ఒత్తిడిని తగ్గించేందుకు పుర్రె లోని కొండ ఎముక భాగాన్ని తాత్కాలికంగా తొలగించాల్సి రావచ్చు. రోగి పరిస్థితి మెరుగుపడి తదుపరి శస్త్రచికిత్సకు అనుకూలంగా మారిన తర్వాత తిరిగి అమర్చేందుకు వీలుగా తొలగించిన బేసి ఫ్లాప్ను భద్రపరచవచ్చు. ఇలాంటి క్లిష్టమైన కేసులో ఖమ్మం జిల్లా అశ్వాపురానికి చెందిన 29 ఏళ్ళ చింతల సురేష్ మలక్ పేట్ యకోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విజయవంతంగా టీస్ ఫ్లాప్ రీప్లేస్మెంట్ శ్రానియోప్లాస్టీ నిర్వహించారు. రోడ్డు ప్రమాదంలో సురేష్‌కు తీవ్రమైన ట్రామాటికి బ్రెయిస్ ఇంజ్యూరీ ఏర్పడింది. లెఫ్ట్ ఫ్రంటల్ సల్ల్యూరల్ హెమరేజ్, హెమరేజిక్ కంట్యూషన్, మాస్ ఎఫెక్ట్స్, మిడ్లైన్ షిఫ్ట్ వంటి తీవ్రమైన సమస్యలు ఏర్పడ్డాయి. దీంతో తొలిదశలో ఆఫ్ట్ ఫ్రంట్ టెంటెక్ పెరైటల్ డీకంప్రెసివ్ శ్రానియక్టమీతో పాటు అవసరమైన న్యూరోసర్జికల్ చికిత్స నిర్వహించారు. ఆ సమయంలో తొలగించిన పుర్రె ఎముక భాగమైన టీసీ సాప్ను యాంటీరియర్ అల్లామినల్ వాల్లో భద్రపరిచారు. తొలి శస్త్రచికిత్స అనంతరం కోలుకున్న సురేష్ పుర్రెలో ఏర్పడిన శ్రానియక్టమీ పెక్ట్ తదుపరి చికిత్స కోసం ఆసుపత్రిలో చేరా రు. సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డా. శ్రీనివాస్ జిట్ల పర్యవేక్షణలో టీసీ పాప్ రిప్లేస్మెంట్ ఇనియోప్లాస్టీ నిర్వహించారు.ప్రమాదంలో మెదడుకు తీవ్ర గాయాలురోడ్డు ప్రమాదంలో సురేష్ కు లెఫ్ట్ ఫ్రంటల్ సెట్యూరల్ హెమరేజ్తో పాటు హెమరేజి కంట్యూషన్, మాస్ ఎఫెక్ట్, మీడ్లైన్ షిఫ్ట్ ఏర్పడ్డాయి. అలాగే టైలేటరల్ ఫ్రంటల్, ముఖ్యంగా ఎడమవైపు ఎక్కువగా, టెంపోరల్ నిల్కల్ స్పిసిస్టోసట్రాన్నియిడ్ హెమరేజ్ సమోదైంది. దీంతో పాటు రైట్ ఫ్రంటోటెంపోరల్ సట్యూరల్ హెమరేజ్, ఫాల్సైన్ నిబ్ల్యూరల్ హెమరేజ్, డిప్యూజ్ సెరిబ్రల్ ఎడిమా కూడా ఉన్నాయి. రైట్ పెరైటల్, స్క్వామస్, మాస్టాయిడ్ టెంపోర్టెల్ టీన్నే ఫ్రాక్చర్స్, అలాగే రైట్ ఎక్సర్నల్ అడిటరీ కెనాల్ యాంటీరియర్ వాల్ ఫ్రాక్చర్ కూడా ఏర్పడ్డాయి. ఈ తీవ్రమైన మెదడు గాయాల నేపథ్యంలో లెఫ్ట్ ఫ్రంటో టెంపోరో పెరైటల్ డీకంప్రెసివ్ శ్రానియక్టమీ, డ్యూరోటమీ, నిబ్యూరల్ హెమరేజ్ ఎవాక్యుయేషన్, లెఫ్ట్ ఫ్రంటల్ కంట్యూషన్ ఎవాక్యుయేషన్, నిస్టర్నోటమీనిర్వహించడం జరిగింది. యశోదా ఆసుపత్రి యాజమాన్యం స్పందన రోడ్డు ప్రమాదాల్లో సంభవించే తీవ్రమైన తల గాయాలకు సకాలంలో నిపుణులైన వైద్యుల పరీక్ష. అవసరమైన న్యూరోసర్జికల్ చికిత్స అత్యంత కీలకమని మలక్ పెట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది. ఆసుపతి డైరెక్టర్ గోరుకంటి పవన్ , యూనిట్ హెడ్ కె.శీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ, తీవ్రమైన టామాటిక్ బ్లెయిస్ ఇంజ్యూరీస్ తో పాటు తదనంతరం అవసరమయ్యే రీసెన్సక్టివ్ న్యూరో సర్జికల్ ప్రొసీజర్స్ నిర్వహించేందుకు న్యూరోసర్జరీ, న్యూరో కిటికల్ కేర్, అధునాతన డయాగ్న స్టిక్ సేవలు. బహుళ విభాగాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు . శరీరంలో బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. తలకు తీవ్రమైన గాయం తగిలిన తర్వాత స్పృహ కోల్పోవడం, విడిపడి వాంతులు, తీవ్రమైన తలనొప్పి, సీజర్స్, అసాధారణ ప్రవర్తన, అధిక నిద్రమత్తు లేదా శరీరంలో బలహీనత ఉంటే లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

సూర్యాపేట పై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఫోకస్

*** నియోజకవర్గం ఇంచార్జ్ పై చర్చ**



ప్రజాస్ఫూర్తి,సూర్యాపేట :మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నల్గొండఖమ్మం వరంగల్ పట్టబద్ధుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా టికెట్ ఇవ్వడంతో పార్టీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. సర్వోత్తమ్ రెడ్డి శనివారం తుంగతుర్తి నియోజకవర్గంలోని అర్వపల్లి యోగానంద లక్ష్మినరసింహ స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించి ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రచారాన్ని మొదలుపెట్టారు. అదే సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబద్ధులు తమ ఓటు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. అంతకుముందు సర్వోత్తమ్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఉన్నత విద్యావంతుడు, బీటెక్ లో గోల్డ్ మెడల్ సాధించి,ప్రఖ్యాత కంపెనీలో పనిచేశారు. తర్వాత ఆయన వివిధ వ్యాపారాలను నడిపిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఐదు సార్లు ఎమ్మెల్యేగా రెండుసార్లు మంత్రిగా పనిచేశారు. దామోదర్ రెడ్డి వారసత్వం కొనసాగిస్తూ సర్వోత్తమ్ రెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారు. తరతరాలుగా కాంగ్రెస్ పార్టీతో తమ కుటుంబానికి అనుబంధం తన తండ్రితో పాటు పెదనాన్నకూడా మంత్రిగా పనిచేశారని ఆయన సందర్భంగా తెలిపారు. నల్గొండ ఖమ్మం వరంగల్ జిల్లాలలో ఎక్కువగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నారు, కాబట్టి ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్వోత్తమ్ రెడ్డి విజయం సాధించడం అంత కష్టమేమీ కాదని తెలుస్తుంది.

*** నియోజకవర్గం ఇంచార్జ్ ఎవరికి**

సూర్యాపేట నియోజకవర్గంలో సర్వోత్తమ్ రెడ్డికి ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ ఎవరికి ఇస్తారు అనేదానిపై ఊహాగానాలు మొదలైనాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నిహితంగా వుండే పటేల్ రమేష్ రెడ్డికి ఇస్తారా లేదంటే, దామన్న అనుచరుడు కొప్పుల వేణారెడ్డికి నియోజకవర్గ ఇన్చార్జ్ ఇస్తారా అనేది ఇప్పుడు కీలకంగా మారింది. ఏదేమైనా మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డిని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుందని తెలుస్తుంది. గత మూడు ఎన్నికల్లోను జగదీష్ రెడ్డి సూర్యాపేటలో ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే గతంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆలస్యంగా రావడం కాంగ్రెస్ లో వర్గ పోరు వలన జగదీష్ రెడ్డి కొద్దిపాటి మెజార్టీతో విజయం సాధించడం జరిగింది. కానీ ఈసారి ఎన్నికలకు రెండు సంవత్సరాలు ముందుగానే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇన్చార్జ్ ని ప్రకటించి ఎమ్మెల్యే టికెట్ ఎవరికీ ఇచ్చేది తెలియజేసే అవకాశం ఉంది. అధిష్టానం ఇంచార్జ్ గా ప్రకటించిన వ్యక్తికే అందరూ కూడా మద్దతు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.మాజీ మంత్రి జగదీశ్ రెడ్డికి వ్యతిరేకంగా సూర్యాపేట నియోజకవర్గంలోని నాయకులందరూ కలిసికట్టుగా పనిచేయాలని , అందుకు తగ్గట్టుగానే ఇప్పటినుంచే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూర్యాపేట పై దృష్టి సారించిందని విశ్లేషకులు అంటున్నారు.

ఎస్సీ కార్పొరేషన్ ఈడీతో అంబేద్కర్ యువజన సంఘం భేటీ



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:మహబూబాబాద్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ కు సంబంధించిన సంక్షేమ పథకాల గురించి చర్చించారు. దళితులకు మూడు ఎకరాల భూమి, దళిత బంధు పథకం అమలుపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఈడీ తెలిపారని సంఘం నాయకులు పేర్కొన్నారు.ఎస్సీ కార్పొరేషన్ నిధుల నుండి ఎస్సీలకు రెండు ఎకరాల భూమి ఉంటే, సెంట్రల్ గవర్నమెంట్ నుండి బోరుబావులు మంజూరు చేస్తామని ఈడీ చెప్పారని తెలిపారు. ఈడీని కలిసిన వారిలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దళిత రత్న కామ సంజీవరావు,రాష్ట్ర సహాయ కార్యదర్శి తెప్పట్ల వీరన్న,జిల్లా ప్రధాన కార్యదర్శి నిరుడు సామేలు, జిల్లా కోశాధికారి ఆయుధం వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు పరశురాములు, పోలేపాక వెంకన్న,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మెమోరాండం సమర్పించారు.

పీఎం సూర్య ఘర్‌పై అవగాహన సదస్సు



జనగామ, ప్రజాస్ఫూర్తి : పట్టణ మున్సి పల్ కార్యాలయ ఆవరణలో పీ.ఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనలో భాగంగా ప్రజలకు సేవా సేతు అభియా న్ అవగా హన సదస్సు నిర్వహించారు. సూపరిం టెండింగ్ ఇంజినీర్ సంపత్ రెడ్డి అధ్యక్ష తన జరిగిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాల మణి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సం దర్భంగా రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు, ప్రభుత్వ సబ్సిడీ, దరఖాస్తు విధానం, బ్యాంకు రుణాలు, నెట్ మీటరింగ్ తది తర అంశాలపై బ్యాంకు, సోలార్ ప్రతి నిధులు అవగాహన కల్పించారు. రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటుకు ఆసక్తి ఉన్న వారికి రిజిస్ట్రేషన్ అవకాశం కల్పించిన ట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిప ల్ కౌన్సిలర్లు, విద్యుత్ శాఖ అధికారు లు పాల్గొన్నారు.

వివేకవర్ధని డిగ్రీ కళాశాల లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : లక్ష్మీదేవి పల్లిలోని వివేకవర్ధని డిగ్రీ పీజీ కళాశాలలో శనివారం నాడు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని జ్ఞానోదయ విద్యాసంస్థల వైస్ చైర్మన్ ప్రణవ్ కృష్ణ ప్రారంభిస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తం దానం చేసి ప్రాణదాతలు అవ్వాలని సరియైన సమయంలో రక్తం దొరకక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన అంటూ , రక్తాన్ని దానం చేయటం ఆరోగ్యంగా ఉంటారని ఆయన విద్యార్థులకు సూచిస్తూ , రక్త దానం చెయ్యటానికి ఎల్లప్పుడూ యువత సిద్ధంగా ఉండాలని ఆయన కోరుతూ కళాశాల ఎన్ఎస్ఎస్ సిబ్బంది రక్తం దానం చేయడానికి ముందుండాలని వారికి సూచిస్తూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించారు . అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ కొప్పుల కనక లక్ష్మీ శిబిరాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎం వి చౌదరి, వైస్ చైర్మన్ ప్రణవ్ కృష్ణ, ప్రిన్సిపల్ సతీష్ , కళాశాల డీన్ సాయికృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి .మల్లేష్ , అకాడమిక్ డైరెక్టర్ కిరణ్,ఏవో ప్రవీణ్ ,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ షెడ్డు నిర్మాణానికి రూ.5 లక్షల నిధుల మంజూరు

ప్రజాస్ఫూర్తి, భైంసా:నిర్మల్ జిల్లా భైంసా లోని పద్మావతి కాలనీలో వెంకటేశ్వర ఆలయం వద్ద షెడ్డు నిర్మాణానికి 5 లక్షల రూపాయల నిధుల మంజూరు పత్రాన్ని శనివారం ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే పటేల్ మాట్లాడుతూ నియోజకవర్గం లో ఆలయాల నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు..వెండి బంగారు వర్తక సంఘం నాయకులు మాట్లాడుతూ షెడ్డు నిర్మాణానికి నిధులు ఇచ్చినందుకు ధన్యవాదములు తెలిపారు..కార్యక్రమం లో పలువురు పాల్గొన్నారు.



ఆహార భద్రత స్మార్ట్ కార్డులు పేద కుటుంబాలకు భరోసా

*** సర్పంచ్ చింతకాయల వినోద నాగేశ్వరావు**



గరిడేపల్లి , ప్రజాస్ఫూర్తి : మండల పరిధిలోని సర్వారం గ్రామంలో ఆహార భద్రతా స్మార్ట్ కార్డులు పేదల కుటుంబాలకు భరోసా కల్పిస్తుందని సర్పంచ్ చింతకాయల వినోద నాగేశ్వరావుఅన్నారు. వివిధ వార్డుల పరిధిలోని సుమారు 650 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు పచ్చక పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసి కడుపునిండా అన్నం పెడుతుందని అన్నారు. పేద కుటుంబాలకు భరోసా కల్పించి కాంగ్రెస్ ప్రభుత్వం మేమున్నామంటూ హామీ ఇస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం అందిస్తుందని తెలిపారు. దేశ చరిత్రలోనే ఈ సన్న బియ్యం పథకానికి ఎంతో ఆదరణ లభిస్తుందన్నారు. సన్న బియ్యం పథకం పంపిణీ కార్యక్రమం పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో హుజూర్నగర్ లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అందించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉచిత ఏకరూప దుస్తులు, బూట్లు, బెల్టుల పంపిణీ



కూసుమంచి,ప్రజా స్ఫూర్తి: ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు విద్యార్థులకు అందుతున్నాయని మండల విద్యాశాఖ అధికారి రాయల వీరస్వామి అన్నారు. శనివారం ఎంపీపీస్ కూసుమంచి ఎస్ సి కాలనీలో ప్రభుత్వ ఉచిత ఏకరూప దుస్తులు, బూట్లు, బెల్టుల పంపిణీ కార్యక్రమం జరిగింది. అదేవిధంగా పాఠశాలకు ఎన్ఆర్ఐ ఫౌండేషన్ వారు ఉచితంగా టీవీని బహుకరణ చేశారు. ఈ సందర్భంగా ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ప్రధానోపాధ్యాయులు భాస్కర్ కు అలాగే మండల విద్యాశాఖ అధికారి ఆర్ వీరస్వామికి కూసుమంచి మండల గ్రామ పెద్దలు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలోకూసుమంచిగ్రామసర్పంచ్ కొండ కృష్ణవేణి, వైస్ సర్పంచ్ చెన్ను వెంకటరమణ,మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, వార్డు సభ్యులు ఆస్తోటి వెంకన్న, చెరుకుపల్లి వీరయ్య, మహిపాల్, యూత్ సభ్యులు, ఏ ఏ పీసీ చైర్మన్ మంద మహేశ్వరి,అలాగే ముఖ్యఅతిథిగా ఎన్ఆర్ఐ ఫౌండేషన్ అధ్యక్షులు బయాన బాబురావు, పాఠశాల సిబ్బంది, మండల వనరుల కేంద్ర సిఆర్పిలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు కేంద్రం అండదండలు

*** సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన**



మేడ్చల్,(ప్రజాస్ఫూర్తి): కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించేందుకు మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ రైలాపూర్, మేడ్చల్ అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా పోషణ్ అభియాన్, సక్షమ్ అంగన్‌వాడీ, పీఎం మాతృవందన యోజన తదితర పథకాలపై వివరించారు. అంగన్‌వాడీ సిబ్బంది ధనలక్ష్మి, రాధిక, ఏఎన్ఎం పద్మావతి, ఆశావర్కర్లు సునీత, తులసి, మంజులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కానుకంటి వంశీ విజయ్ వంజరి, చీర్ల సత్యనారాయణ, మామిళ్ల నర్సింగ్ రావు, పెంట రెడ్డి, హనుమంత్ రెడ్డి, మల్లాది హేమలత రెడ్డి, జంగం అనిత, మహేష్‌గౌలికర్, జకట బాబు రాజు, మరిగల ప్రణయ్, పురుషోత్తం, ఎర్రబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ సిబ్బందికి అండగా మహిళా సాధికారత కేంద్రం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:మహబూబాబాద్ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్ లోని మహిళా సాధికారత కేంద్రం కార్యాలయంలో గొడుగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా సంక్షేమ అధికారి శిరీష మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి ప్రాజెక్టుకు 5 గొడుగుల చొప్పున అందజేస్తున్నామని తెలిపారు.మహిళా సాధికారత,సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందికి అవసరమైన సహాయం అందించేందుకు ఈ చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సౌర విద్యుత్ తోనే భవిష్యత్తు

*** ప్రతి ఇంటిపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవాలి**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: భవిష్యత్ అంతా సౌర విద్యుత్ దేనని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన' ద్వారా గరిష్టంగా రూ. 78,000 వరకు రాయితీ లభిస్తుందని విద్యుత్ శాఖ ఎస్ఈ దర్శన్ కుమార్ పేర్కొన్నారు.మానుకోట పట్టణాన్ని సంపూర్ణ హరిత నగరంగా (గ్రీన్ సిటీ) తీర్చిదిద్దేందుకు ప్రతి వార్డులో కనీసం 100 కుటుంబాలు రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.శనివారం జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీనా సోలార్ హబ్స్ ఆధ్వర్యంలో, టీజీఎన్ పీడీసీఎల్ సహకారంతో 'సోలార్ సేవా సేతు' అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ జ్యోతి మాట్లాడుతూ సోలార్ విద్యుత్ వినియోగం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు కరెంట్ బిల్లుల భారం పూర్తిగా తప్పుతుందని తెలిపారు.బ్యాంకు రుణ సదుపాయాన్ని వినియోగించుకుని ప్రతి ఒక్కరూ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.సీనా సోలార్ హబ్స్ ఎండీ తేజావత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యుత్ కొరతను అధిగమించడానికి సౌర శక్తే మేలైన ప్రత్యామ్నాయమని స్పష్టం చేశారు.ఎల్ నినో ప్రభావం,బొగ్గు నిల్వలు తగ్గిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతి సిద్ధమైన సూర్యరశ్మితో విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చని వివరించారు. మిగులు విద్యుత్‌ను గ్రిడ్ కు అనుసంధానించడం ద్వారా నెట్ మీటరింగ్ విధానంలో ఆదాయం కూడా పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ హీరాలాల్,ఏఈలు వెంకటేశ్వర్లు,సంగీత, హరీష్, ఏఈ (కమర్షియల్) శ్రీధర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు ముత్యం వెంకన్న, లక్ష్మీనారాయణ, దిలీప్, నిమ్మల శ్రీనివాస్,చిదిరాల అరుణ జ్ఞానేశ్వర్, ప్రముఖులు నందులాల్, సుధాకర్,సురేష్, రాంబాబు, కుమారస్వామి,పాషా,దేవేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గంటా.. రెండు గంటల విద్యుత్‌తో పొలాలు ఎండిపోతున్నాయ్

*** గరిడేపల్లి సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన ఎల్బీనగర్ ఫీడర్ రైతులు**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి:వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన విధంగా రోజుకు 12గంటల కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గరిడేపల్లి మండల కేంద్రంలోని 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఎల్బీనగర్ ఫీడర్‌కు చెందిన రైతులు శనివారం ముట్టడించారు.గత మూడు రోజులుగా వ్యవసాయానికి 12 గంటల విద్యుత్ సరఫరా కావాల్సి ఉండగా, కేవలం గంట, రెండు గంటలు మాత్రమే కరెంట్ ఇవ్వడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.పొలాలకు సాగునీరు అందించేందుకు విద్యుత్ కోసం ఎదురు చూస్తున్న సమయంలో అరకొర సరఫరాతో మోటార్లు సక్రమంగా పనిచేయడం లేదని రైతులు తెలిపారు. ఇప్పటికే పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని, మరికొన్ని రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.12 గంటల కరెంట్ ఇస్తామని చెప్పి గంటా.. రెండు గంటలే ఇస్తే పంటలను ఎలా కాపాడుకోవాలి అంటూ రైతులు విద్యుత్ అధికారులను ప్రశ్నించారు. రైతుల సమస్యను వెంటనే పరిష్కరించి, ఎల్బీనగర్ ఫీడర్‌కు వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.విద్యుత్ సరఫరాలో అంతరాయాలకు కారణాలు ఏమిటో అధికారులు స్పష్టంగా చెప్పాలని, ఇకపై కోతలు లేకుండా వ్యవసాయానికి నిర్ణీత సమయం మేరకు విద్యుత్ అందించాలని రైతులు కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ప్రాణాలతో బయటపడ్డ యువకుడు

*** పెట్రోల్ కోసం వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకున్న రోజు వారి కూలి.**



చిగురుమామిడి, ప్రజా స్ఫూర్తి: కరీంనగర్ జిల్లా, చిగురుమామిడి మండలం, ముల్కనూర్ లో ప్రాణాలతో బ్రతికి బయటపడిన తాళ్లపల్లి పవన్ కుమార్ గౌడ్, ఎం ఎం వైన్స్ చిగురుమామిడిలో రోజు వరి పనులు నిర్వహించుకొని, సుమారు 10:40 నిముషాలకు తిరుగు ప్రయాణం లో తన, నివాసం, తిమ్మాపూర్ మండలం, నల్లగొండ గ్రామానికి,చెందిన,వేక్తి ముల్కనూర్ గ్రామ శివర్ లోని, భారత్ పెట్రోల్ పంపు పెట్రోల్ కొట్టించుకునేందుకు, వెళ్లగా బాంక్ నిర్వాహకులు, ఇలాంటి నో స్టాక్ బోర్డు పెట్టకుండా, విద్యుత్ దీపాలను ఆర్పి, సంబంధిత వ్యక్తులు లోనికి రాకుండా, కొబ్బరి తాడుతో, కట్టడం వల్ల పవన్ కుమార్ గౌడ్, కి తృతిలో తప్పిన ప్రాణాలతో బయటపడ్డాడు. చికిత్స తీసుకొని శనివారం సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనైనది. ఈ విషయంపై స్థానిక ప్రజలు వాహనదారులు, సమగ్ర విచారణ జరిపి రోజు వారి కూలి అయిన బాధితునికి న్యాయం చేయాలని, బంక్ నిబంధనలపై సమగ్ర విచారణ జరపాలని, డిమాండ్ చేస్తున్నారు.

అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలి



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:యుద్ధం వలన మానవాళికి అంతులేని నష్టం జరుగుతుందని యుద్ధం వలన ప్రాణహానితోపాటు భవిష్యత్ తరాలు తీవ్రంగా దెబ్బతింటాయని అఖిలభారత సంఘీభావ సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి ప్రముఖ న్యాయవాది కె.వి.ఎల్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బ్రహ్మండపల్లి ప్రభాకర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా నాలుగో మహాసభలో పాల్గొని మాట్లాడుతూ వ్యక్తి ఆలోచన మూలంగానే శాంతి గాని యుద్ధం గాని వస్తాయని, చెడు ఆలోచన అనేది ప్రపంచాన్ని వేరు చేస్తుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు కూడా అమెరికా యొక్క యుద్ధకాంక్షకు వ్యతిరేకంగా గొంతు విప్పాలని, నిరుద్యోగం, నిరక్షరాస్యత, దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఆయన అన్నారు. మహాసభకు ముందు జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మహాసభ అధ్యక్షులు తోగిటి మురళి, బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్,పుట్టపాక అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో డాక్టర్ సమత వై వెంకటేశ్వర్లు, మందారి డేవిడ్ కుమార్, గుడిపూడి వెంకటేశ్వరరావు, తలమల్ల హస్సేన్, నాతి సవేంద్ర కుమార్, బొమ్మిడి లక్ష్మీనారాయణ, అనంతుల మల్లేశ్వరి, బూర వెంకటేశ్వర్లు, గుగులోతు రాజారాం, ఖమ్మంపాటి రాము, దంతాల రాంబాబు, ఎడెల్లి శ్రీకాంత్, గొడ్డలి నరసయ్య, తాళ్లపల్లి సత్యనారాయణ, దూలం నగేష్, దికొండ శ్రీనివాస్, పొన్నం రమేష్, గాలి రామకృష్ణ, నాతి లీలావతి, భూపాల్ ,బత్తుల నరసయ్య సారెడ్డి వెంకటరెడ్డి, చిలక రాజు శ్రీను, దాయం ఝాన్సీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు మెగా జాబ్‌మేళా



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): నియోజక వర్గంలోని నిరుద్యోగ యువతకు విస్తృతంగా ఉపాధి అవకాశాలుకల్పించే లక్ష్యంతో ఈ నెల 9న భూపాలపల్లిలో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) సంయుక్త సహకారంతో పుష్పా గార్డెన్స్‌లో మేళా నిర్వహించనున్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.జాబ్‌మేళాకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు టాస్క్ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. వివిధ సంస్థలకు చెందిన ప్రతినిధులు మేళాలో పాల్గొని అర్హత కలిగిన అభ్యర్థులకు ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఎంపికైన వారికి అక్కడికక్కడే నియామక పత్రాలు అందించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల నుంచి హాజరయ్యే నిరుద్యోగ యువత కోసం ఉచిత రవాణా, భోజన సదుపాయాలను కూడా కల్పించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన జాబ్‌మేళాల ద్వారా పలువురు యువతకు ఉద్యోగావకాశాలు లభించాయని, అదే స్ఫూర్తితో ఈసారి మరింత విస్తృతంగా మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వేలాది మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు అర్హత ఉన్న నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో హాజరై మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, టాస్క్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాల పనులు గడువులోగా పూర్తి చేయాలి

*** రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్**



ప్రజాస్ఫూర్తి, భైంసా: గోదావరి పుష్కరాల పనులన్నీ గడువులోగా రాష్ట్ర దేవాదాయ శాఖ సెక్రటరీ శైలజా రామయ్యర్ కలెక్టర్లను ఆదేశించారు. శనివారం సాయంత్రం దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుతో కలిసి హైదరాబాదు నుంచి పలు జిల్లాల కలెక్టర్లతో పుష్కరాల పనులపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుష్కరాల పనులను కలెక్టర్లు, నోడల్ అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. పుష్కరాలకు అవసరమైన భూసేకరణకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పుష్కరాల పనులపై పలు కీలక సూచనలు చేశారు. పనులు పూర్తి చేయడానికి గడువు నిర్ణయించుకొని, ఆ గడువులోగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు పుష్కరాల పనులను సమన్వయంతో చేపట్టాలని అన్నారు. నిర్మాణ పనులకు ఇసుక కొరత తలెత్తకుండా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాసరతో పాటు, జిల్లాలో పుష్కరాలు జరిగే అన్ని ప్రాంతాల్లో పకడ్బందీగా పనులు చేపడుతున్నట్లు వివరించారు. సంబంధిత అన్ని శాఖల సమన్వయంతో పనులు గడువులోగా పూర్తయ్యేలా చూస్తామన్నారు. పుష్కరాల పనులు నాణ్యవంతంగా చేపడతామని తెలిపారు. పనులను నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. ఈ వీసీలో నీటిపారుదల, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్, నీటిపారుదల లు సుభాష్, అనిల్, సందీప్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ వాటర్ ట్యాంకర్ టైర్ల చోరీ

*** ప్రజా అవసరాల వాహనానికే ఎసరు.. రూ.50 వేల విలువైన టైర్లు మాయం**



మేడ్చల్,(ప్రజాస్ఫూర్తి): మేడ్చల్ సర్కిల్ పరిధిలోని పూడూరు-కిష్టాపూర్ డివిజన్ పూడూరులో మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన వాటర్ ట్యాంకర్ రెండు టైర్లు చోరీకి గురయ్యాయి.పూడూర్ గ్రామంలోని వైకుంఠధామం వద్ద నిలిపి ఉంచిన ట్యాంకర్ నుంచి గుర్తుతెలియని వ్యక్తులు రెండు టైర్లను తొలగించి తీసుకెళ్లారు. వాటి విలువ సుమారు రూ.50 వేల వరకు ఉంటుందని మున్సిపల్ సిబ్బంది తెలిపారు.ప్రజల అవసరాల కోసం వినియోగించే వాటర్ ట్యాంకర్ టైర్లే చోరీకి గురికావడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై చర్యలు తీసుకోవాలని మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు మున్సిపల్ సిబ్బంది తెలిపారు. పోలీసులు చోరీకి పాల్పడిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అభివృద్ధి పనులపై ప్రత్యేక మండల స్థాయి సమీక్ష

*** లింగాలఘణపురం/జనగామ, ప్రజా స్ఫూర్తి : జిల్లా లోని లింగాలఘణపురం**



మండల పరిషత్ కార్యాలయంలోని స మావేశ మందిరంలో నిర్వహించారు.వి విధ శాఖల అభివృద్ధి పనుల పై ప్రత్యేక మండల స్థాయి సమీక్షా సమావేశం శని వారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కే.శివశంకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం లో ఆయా శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికా రులు తమ ప్రగతి నివేదికలను సమ ర్పించారు. గ్రామాల్లో చేపట్టాల్సిన అభి వృద్ధి పనులపై అధికారులు, సర్పంచు లకు సూచనలు చేశారు. గ్రామాల అభి వృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పెండింగ్ పను లను పూర్తి చేయాలని కోరారు.సమావే శం లో మండల పంచాయతీ అధికారి యూ.సంపత్ కుమార్, మండల స్థాయి అధికారులు, అన్ని గ్రామాల సర్పంచు లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఏపీకల్ సాఫ్ట్ కి 21 మంది శ్రీ చైతన్య విద్యార్థుల ఎంపిక

* **చైతన్య కళాశాల విద్యార్థులు చూపిన ప్రతిభ ఎంతో అభినందనీయం**
* **కళాశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్**



పాలేరు, ప్రజా స్ఫూర్తి:ఖమ్మం రూరల్ స్థానిక పొన్నేకల్లో ని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఏపీకల్ సాఫ్ట్వేర్ ఫ్లేస్మెంట్ డ్రైవ్ సంస్థకు 21 మంది విద్యార్థులు జూనియర్ సాఫ్ట్ వేర్ ఇంజనీర్స్ గా ఎంపికయ్యారని కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు వార్షికంగా రూ. 4.8 లక్షల వార్షిక వేతనం అందించనున్నట్లు పేర్కొన్నారు.ఏపీకల్ సాఫ్ట్వేర్ సంస్థ హెచ్.ఆర్ సందీప్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి పాఠ్యపుస్తక జ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, కోడింగ్ మరియు తాజా సాంకేతిక పరిజ్ఞానాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. నిరంతర అభ్యాసమే విజయానికి ప్రధాన ఆయుధమని తెలిపారు. ఏపీకల్ సాఫ్ట్వేర్ టెక్నికల్ హెడ కవిత మాట్లాడుతూ, శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులు చూపిన ప్రతిభ, క్రమశిక్షణ, సాంకేతిక నైపుణ్యాలు ఎంతో అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ కళాశాల నుంచి మరిన్ని ప్రతిభావంతులను ఎంపిక చేసుకునే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ, శ్రీ చైతన్య యాజమాన్యం విద్యార్థులపై చూపుతున్న విశేష శ్రద్ధ వల్ల రికార్డు స్థాయిలో ప్రాంగణ నియామకాలు జరుగుతున్నాయని, రాబోయే రోజుల్లో మరిన్ని ప్లేస్మెంట్ డ్రైవ్ల నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కళాశాల చైర్మన్ శ్రీ మల్లంపాటి శ్రీధర్ మాట్లాడుతూ, ప్రాంగణ నియామకాల్లో ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, వంద శాతం ప్లేస్మెంట్లు సాధించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ, విద్యార్థులు ప్లేస్మెంట్ అవకాశాలకు సిద్ధమవ్వడానికి మాక్ ఇంటర్వ్యూలు, టెక్నికల్ ట్రైనింగ్లు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈకృషిఫలితంగా ప్రతిభావంతులైన విద్యార్థులు ప్రముఖ సంస్థల్లో స్థానం సంపాదిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు మొదటి సంవత్సరం నుంచే ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ డాక్టర్ వి.సుదర్శన్, టి.పి.ఓ డాక్టర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, డిప్లొమా ఇన్చార్జ్ కృష్ణ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు తదితరులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

నారాయణ పాఠశాలలో ఘనంగా స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా కేంద్రం లోని నారాయణ పాఠశాలలో టర్మ్-1 స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ఈఛాంప్స్ ఆర్&డి స్వాతి, జోనల్ డీజీఎం రిజ్వాన్ ఇమ్రాన్ ముఖ్య అతి థులుగా హాజరయ్యారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు నాయకత్వ బాధ్యతలు చేపట్టి సమావేశాలను నిర్వహించడం అభినందనీయమన్నా రు. విద్యార్థులు తమ విద్యా పురోగతి, అభ్యాస అనుభవాలు, పనితీరును తల్లిదండ్రులకు స్వయంగా వివరించ డం ద్వారా మాట్లాడే నైపుణ్యాలు,ఆత్మ విశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. తరగతి గదులను విద్యార్థులే అలంక రించుకుని, తాము నేర్చుకున్న అంశాల ను వివిధ రూపాల్లో ప్రదర్శించడం,తమ అభ్యాసం పై తల్లిదండ్రులతో చర్చించ డం ద్వారా బాధ్యతాయుతమైన నా యకత్వ లక్షణాలు అలవడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రి న్సిపాల్ ఫర్హానా, ఈఛాంప్స్ కోఆర్డినేట ర్ శ్యామల,వైస్ ప్రిన్సిపాల్ రేణుక,ఉపా ధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొమ్మూరి ప్రశాంత్ రెడ్డికి కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు



జనగామ, ప్రజాస్ఫూర్తి : చేర్యాల వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి నియమితులైన సందర్భంగా జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కుమారుడైన ప్రశాంత్ రెడ్డి కి పార్టీ నాయకులు అభి నందనలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి లింగాల నర్సి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు బాలరాజు గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ నామా ల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు శివరాత్రి కుమార్, మినలపురం శ్రీకాంత్, పెద్ద రాంచర్ల ఇన్చార్జి సర్పంచ్ కాల కుంట్ల శ్యామ్, పెంబర్తి ఉపసర్పంచ్ కొం డబోయిన రాజు యాదవ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మచ్చ కుమార్, నాయకులు అంబాల రఘు, కందాల చంద్రశేఖర్, బైరగోని రఘు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి దాసరి సతీష్,యశ్వంత పూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బోట్ల హరీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పేద, మధ్య తరగతి ప్రజలకు కళ్యాణ లక్ష్మి పథకం ఆర్థికంగా తోడ్పాటు



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే మురళి నాయక్ తోకలిసి మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.పట్టణానికి చెందిన 46 మంది లబ్ధిదారులకు రూ. 46 లక్షల 05 వేల 336 విలువైన చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ జ్యోతి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఆర్థికంగా ఎంతో తోడ్పాటునందిస్తున్నాయని తెలిపారు. ఆడపిల్లల వివాహ సమయంలో కుటుంబాలపై పడే భారాన్ని తగ్గించేందుకు ఈ పథకాలు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ రాజేశ్వర్, మండల అధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు నీరుటి లక్ష్మీనారాయణ, బొల్లు రాజు, నిమ్మల మాధవి శ్రీనివాస్, సల్వాయి దిలీప్, బద్దెపూరి గోపినాథ్, మహమ్మద్ ఖలీల్, అసెంబ్లీ ప్రెసిడెంట్ సాయి, పట్టణ నాయకులు నాలా నరసింహారావు, గోనే శ్యామ్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా మొక్కల పంపిణీ



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:వరంగల్ జిల్లా, మెతరాజుపల్లి గ్రామానికి చెందిన మంద బాబురావు, వరంగల్ లేబర్ కాలనీకి చెందిన సమ్మెట శ్రీనివాస్ జ్ఞాపకార్థంగా ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు,హరిత మిత్ర అవార్డు గ్రహీత, ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న మొక్కలను బహూకరించారు.వారి కుటుంబాలకు మందార మొక్కలను అందజేశారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ, రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని నివారించాలంటే విరివిగా మొక్కలు నాటాలని అన్నారు.ప్రతి ఒక్కరూ తమ పుట్టిన రోజు,పెళ్లి రోజు,తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సందర్భంగా మొక్కలు నాటి, వాటిని వృక్షాలు అయ్యే వరకు సంరక్షించాలని కోరారు.పర్యావరణంపై అవగాహన ఉన్నా, చాలా మంది శ్రద్ధ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.జూన్ నెల పూర్తి కావస్తున్నా తగిన వర్షాలు పడకపోవడానికి చెట్లను నరకడమే కారణమని తెలిపారు.ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో వర్షాలు పడక, పంటలు పండక, భూమి వేడెక్కి తీవ్ర ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. అందుకే ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి రక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇరు కుటుంబాల బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలకు బాలింతలకు చిన్నారులకు పౌష్టికాహారం ఎంతో అవసరం

* **సర్పంచ్ సన్నిల్ల, కవిత.**



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి: చిగురుమామిడి మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామంలో పోషణ మాసం సందర్భంగా అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సన్నిల్ల కవిత వైద్యాధికారి నిహారిక సూపర్వైజర్ సుల్తానా ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా సర్పంచ్ సన్నిల్ల కవిత మాట్లాడుతు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పోషకాహారం ఎంతో కీలకమని, ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. తల్లులు తీసుకునే ఆహారమే పిల్లల ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని, అందువల్ల పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రతిరోజూ తీసుకోవాలని సూచించారు మండల వైద్యాధికారి నిహారిక మాట్లాడుతు చిరుధాన్యాలు ఆకుకూరలు పప్పుధాన్యాలు, పండ్లు, కూరగాయలను ఆహారంలో భాగంగా చేసుకోవాలని, రక్తహీనత ,పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.అదే విధగా బాల్య దశ నుంచే పిల్లలకు మంచి ఆహారపు అలవాట్లు నేర్పించాలని, గర్భిణులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, చిన్నారులకు సకాలంలో టీకాలు వేయించాలని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహార సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పోషకాహారంపైగ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పిస్తూ ఆరోగ్యకరమైన గ్రామ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సన్నిల్ల కవిత వెంకటేష్ వైద్యాధికారి నిహారిక సూపర్వైజర్ సుల్తానా ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి వార్డు సభ్యులు మంద శ్రీనివాస్ మానస అన్నవేణి శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయుడు నరసింహస్వామి అంగన్వాడీ టీచర్ పద్మ, ఏఎన్ఎంసరస్వతి మహిళా సంఘ అధ్యక్షులు పద్మ, ఆయా రమక్క, గర్భిణీ స్త్రీలు పిల్లల తల్లులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల సభను విజయవంతం చేయాలి



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): అక్టోబర్ 6న హైదరాబాద్లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్-ఎంఎస్పీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యామ్ మాదిగ పిలుపునిచ్చారు.కాటారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్-ఎంఎస్పీ అనుబంధ సంఘాల అత్యవసర మండల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ కాటారం మండల ఇన్చార్జి బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మడిపల్లి శ్యామ్ మాదిగ మాట్లాడారు.ఎస్సీ వర్గీకరణ సాధన కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్లుగా ఉద్యమం కొనసాగించామని తెలిపారు.వర్గీకరణ ద్వారా లభించిన అవకాశాలు వృథా కాకుండా విద్యార్థులు, నిరుద్యోగులు తమ నైపుణ్యం, సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. మాదిగ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు మేధస్సు, విజ్ఞానం, సాంకేతికపరిజ్ఞానాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, ఉద్యోగ రంగాల్లో ఎస్సీ వర్గీకరణ ద్వారా లభించే అవకాశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అక్టోబర్ 6న నిర్వహించే 'చలో ఉస్మానియా యూనివర్సిటీ' కార్యక్రమంలో భాగంగా ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల మహాసభకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు దోర్నాల రాజేందర్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి కేసరపు నరేష్ మాదిగ, జిల్లా నాయకులు నెరపటి అశోక్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా నాయకులు పుల్యాల రాజయ్య మాదిగ, మంథని మండల అధ్యక్షుడు ఉల్యాల సంజీవ్ మాదిగ, మల్హర్రావు మండల అధ్యక్షుడు కన్నూరి సారయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

చరిత్రకు సాక్ష్యంగా కోటగుళ్లు

* **కాకతీయుల శిల్పకళకు అబ్బురపడిన గ్రూప్-1, గ్రూప్-2 అధికారులు**



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): కాక తీయుల కాలం నాటి చరిత్ర, శిల్పకళా వైభవానికి కోటగుళ్లు దేవాలయ సముదాయం సాక్ష్యంగా నిలుస్తోందని శిక్షణ పొందుతున్న గ్రూప్ 1, గ్రూప్ 2 అధికారులు పేర్కొన్నారు. గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధ చారిత్రక కట్టడం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లను హైదరాబాద్లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో శిక్షణ పొందుతున్న 180 మంది అధికారుల బృందం శుక్రవారం సందర్శించింది.ఈ సందర్భంగా అధికారులు కోటగుళ్ల ఆలయ సముదాయం చారిత్రక విశిష్టతను తెలుసుకున్నారు. కాకతీయుల కాలం నాటి అద్భుత శిల్పకళ, ఆలయ నిర్మాణశైలి, రాతి శిల్పాల సౌందర్యాన్ని ఆసక్తిగా పరిశీలించారు.అపురూపమైన చారిత్రక సంపదను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం లభించడం ఆనందంగా ఉందని, కోటగుళ్ల శిల్పసంపద అద్భుతంగా ఉందని కొనియాడారు. ఆలయ చారిత్రక నేపథ్యం,కాకతీయుల కాలం నాటి నిర్మాణ ప్రత్యేకతలను సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి యాదగిరి గౌడ్ అధికారులకు వివరించారు. అనంతరం అధికారులు ఆలయ ప్రాంగణంలోని వివిధ నిర్మాణాలు, శిల్పాలను పరిశీలించారు.కార్యక్రమంలోపర్యాటక శాఖకు చెందిన సూర్యకిరణ్, తాళ్లపల్లి యుగంధర్ గౌడ్, పురావస్తు శాఖ సెక్యూరిటీ సిబ్బంది నల్లగొండ రాజు గౌడ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బొడ్డెమ్మ వేడుకల్లో సంప్రదాయ సందడి

భూపాలపల్లి, (ప్రజాస్ఫూర్తి): తెలంగాణ పల్లె సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బొడ్డెమ్మ వేడుకలు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం సందడిగా జరిగాయి. మహిళలు బొడ్డెమ్మను అందంగా అలంకరించి ప్రతిష్ఠించి, చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా ఆడారు. దీంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది.

* **పూల పండుగకు ముందస్తు వేడుకగా...**

తెలంగాణలో బతుకమ్మకు ముందు నిర్వహించే సంప్రదాయ వేడుకల్లో బొడ్డెమ్మకు ప్రత్యేక స్థానం ఉంది.సాధారణంగా భాద్రపద మాసంలో బొడ్డెమ్మను ప్రతిష్ఠించి మహిళలు, బాలికలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. మట్టి, పసుపు తదితరాలతో బొడ్డెమ్మను రూపొందించి, పూలతో అలంకరించి మహిళలు చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఆడటం ఆనవాయితీగా వస్తోంది.బొడ్డెమ్మను గౌరీదేవి ప్రతిరూపంగా భావించే సంప్రదాయం ఉంది. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరుకుంటూ మహిళలు ఈ వేడుకను నిర్వహిస్తారు. ప్రాంతాలను బట్టి బొడ్డెమ్మను ఏర్పాటు చేసే విధానం, పూజా పద్ధతుల్లో స్వల్ప మార్పులు కనిపించినా, మహిళలు సామూహికంగా పాల్గొని సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సవాన్ని నిర్వహించడం ప్రధానంగా కనిపిస్తుంది.

* **తరతరాలకు సాంస్కృతిక వారసత్వం**



పల్లె జీవన విధానంతో ముడిపడిన బొడ్డెమ్మ వేడుకలు కేవలం ఆచారంగా కాకుండా మహిళలను, బాలికలను ఒకచోట చేర్చి తెలంగాణ జానపద పాటలు, సంప్రదాయాలను పరిచయం చేసే వేదికగా నిలుస్తున్నాయి. ఆధునిక కాలంలోనూ ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం తెలంగాణ సంస్కృతి పట్ల ఉన్న అభిమానం, అనుబంధానికి నిదర్శనంగా నిలుస్తోంది.భూపాలపల్లి పట్టణంలో నిర్వహించిన బొడ్డెమ్మ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. బొడ్డెమ్మ చుట్టూ మహిళలు ఆడుతున్న దృశ్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

ఆర్టిసి ఎన్నికలలో టిఎం యు, ఇయు, ఎన్ ఎం యు జె ఎసిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

* **టిఎంయు రాష్ట్ర జనరల్ సెక్రటరీ థామస్ రెడ్డి**



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల్లో టిఎం యు, ఇయు, ఎన్ ఎమ్ యు యూనియన్ జె ఎసి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జేఏసీ నాయకులు, టిఎంయు జనరల్ సెక్రెటరీ థామస్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం సూర్యాపేట డిపోలో జరిగిన జేఏసీ ఎన్నికల ప్రచార సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అసలైన యూనియన్ తమ జేఏసీ మాత్రమే అని , కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జె ఎసి ని గెలిపించాలని అన్నారు. తమ జేఏసీ తెలంగాణలో 10,000 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధిస్తుందని తెలిపారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా కార్మికులు ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. క్లాస్ 3 లో బస్సు గుర్తుకు క్లాస్ 6 లో నిచ్చెన గుర్తుకు ఓటు వేయాలని తెలియజేశారు. ధర్మానికి అదర్మానికి జరుగుతున్న ఎన్నికలలో ధర్మమే గెలుస్తుందని అన్నారు. ఎన్నికలు స్వేచ్ఛగా జరగాలని ప్రభుత్వం జోక్యం చేసుకోవద్దని అన్నారు. కార్యక్రమంలో ఇయు రాష్ట్ర అధ్యక్షులు బాబురావు, రహిముద్దిన్, మేకల శ్రీనివాసరావు, పాటి అప్పారావు, నరేందర్, రాఘవరెడ్డి, డివి రత్నం తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా రవాణా చేస్తున్న గుడుంబా పట్టివేత

ప్రజాస్ఫూర్తి ,జన్నారం:పోలీసు వాహనాల తనిఖీలలో శనివారం రోజున అక్రమంగా గుడుంబా రవాణా చేస్తున్న వ్యక్తి పట్టివేత. ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.....జన్నారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం పొనకల్ గ్రామ పంచాయతీ పరిధిలోని గాంధీనగర్ బోర్డు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా సుమారు సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఒక ఆటోను ఆపి తనిఖీ చేస్తుండగా అందులో ఒక మహిళ పబ్బతి బుచ్చవ్వ (60) కవ్వాల గ్రామం అను ఆమె ఒక నలుపు రంగు బ్యాగులతో ఆటో నుండి దిగి పారిపోతూ ఉండగా ఆమెను పట్టుకొనగా ఆమె వద్ద గల బ్యాగ్ లో నాలుగు 2 లీటర్ల బాటిల్లో గుడుంబా సుమారు 8 లీటర్ల గుడుంబా ను గుర్తించారు .ఇట్టి గుడుంబా ను పబ్బతి బుచ్చవ్వ గుర్తు తెలియని వ్యక్తుల వద్ద తక్కువ ధరకి గుడుంబా ను కొనుగోలు చేసి జన్నారం మండల చుట్టూ పక్కల గ్రామాల్లో గుడుంబాను ఎక్కువ ధరకి అమ్మడానికి వెళ్తుండగా పట్టుకొని ఆమె వద్ద గల 8 లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకొని పబ్బతి బుచ్చవ్వ పైన కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు.

బిజెవైఎం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడిగా మంద చంద్రశేఖర్ గౌడ్



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గ కమిటీని శనివారం ప్రకటించారు. జిల్లా అధ్యక్షులు శాసనాల శ్రీరామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కూసుమంచి మండల కేంద్రానికి చెందిన మంద చంద్రశేఖర్ గౌడ్ ఖమ్మం జిల్లా బిజెవైఎం ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.పార్టీ పట్ల ఆయన చూపిస్తున్న నిబద్ధత, సేవా కార్యక్రమాలను గుర్తించిన జిల్లా కమిటీ చంద్రశేఖర్ గౌడ్ కి ఈ పదవీ బాధ్యతలను అప్పగించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తన నియామకానికి సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఎన్.కోటేశ్వరరావు,యువ మోర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుండే,బిజెవైఎం జిల్లా అధ్యక్షులు శాసనాల శ్రీరామ్,పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.చంద్రశేఖర్ గౌడ్ నియామకం పట్ల పార్టీ శ్రేణులు,కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

ప్రయాణికుల సమస్యల పరిష్కారం కోసం సంతకాల సేకరణ

*** టీ డబ్ల్యు యం ఎఫ్ జిల్లా ఇంచార్జీ గుండా ఉపేందర్ రెడ్డి**

కూసుమంచి, ప్రజా స్ఫూర్తి:కూసుమంచి మండల కేంద్రంలో ప్రయాణికుల సమస్యల పరిష్కారం కోసం సంతకాల సేకరణ వివిధ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలతో కలసి ప్రారంభిస్తున్నాం అని తెలియ చేస్తున్నాము. నిత్యం వేలాది మంది ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు, గర్భిణులు బస్ స్టాండ్ లేకపోవడం, కనీసం నిలిచి ఉండడానికి కాస్త జాగా కూడా లేకపోవడంతో ప్రయాణికులు నరకం అనుభవిస్తున్నారు. దానికి తోడు హైదరాబాద్ వెళ్ళుటకు తగిన బస్ సర్వీసులు కూడా లేకపోవడం, నడుస్తున్న బస్సులు బైపాస్ రోడ్డులో వెళ్ళుట వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా ఉదయం 4 గంటలకు , 4 :30 నిమిషాల ఖమ్మం నుండి హైదరాబాద్ వెళ్ళు ఎక్స్ప్రెస్ సర్వీసుల రద్దుతో హైద్రాబాద్ లో విద్య అభ్యసించే విద్యార్థిని విద్యార్థులు, మరియు హాస్పిటల్ కు వెళ్ళే వారు సరైన రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున సత్వరమే కూసుమంచి మండల కేంద్రంలో బస్ స్టాండ్ నిర్మాణం చేపట్టాలని, కూసుమంచి మండల కేంద్రం ద్వారా అన్ని రకాల ఎక్స్ప్రెస్ డీలక్స్ సూపర్ లక్సరీ సర్వీసులు నడపాలని, ఉదయం నడిచే ఎక్స్ప్రెస్ సర్వీసుల పునరుద్ధరణ చేయాలని, నాన్ స్టాప్ రాజధాని బస్సులు కూసుమంచి బైపాస్ రోడ్డులో ఫ్లై ఓవర్ దగ్గర స్టాప్ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ మరియు రద్దీ సమయంలో స్పెషల్ బస్సు సర్వీసులు పేరుతో అదనపు ఛార్జీలు రద్దు చేయాలని సంతకాల సేకరణ చేపట్టి, పూర్తి చేసి స్థానిక



మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కి మరియు ఆర్ టి సి చైర్మన్ నాగిరెడ్డికి సంబధిత ప్రతులు అందచేస్తాము అని తెలియ చేస్తున్నాము. సంతకాల సేకరణ లో వార్డు సభ్యులు చెరుకుపల్లి వీరయ్య,కొక్కిరేణి వెంకన్న, రేపాల శ్యామ్ సుందర్, నలగాటి రామనాధం, కొనరెడ్డి, భారీ రమేష్, మంద నాగులు, అర్వపల్లి వెంకటేశ్వర్లు, మంద చంద్ర శేఖర్ గౌడ్ ,అడపా శివ, గోపే విజయపాల్, బద్దం వెంకటరెడ్డి పిట్టల వేణు, మంద నాగేశ్వరరావు , దార జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలపై ఉక్కుపాదం

*** పట్టణంలో పోలీసుల విస్తృత తనిఖీలు**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:మహబూబాబాద్ పట్టణంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా,నిల్వ, విక్రయాలను అరికట్టేందుకు టౌన్ పోలీసులు శనివారం నార్కోటిక్ డాగ్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.రైల్వే స్టేషన్,ఆర్టీసీ బస్టాండ్,ఎఫ్ఆర్ఓ సెంటర్,నెహ్రూ సెంటర్,ఎంఆర్ఓ సెంటర్,తొర్రూర్ బస్టాండ్ ప్రాంతాలతో పాటు పలు అనుమానాస్పద ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు.జిల్లా ఎస్పీ డా.పి.శబరీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు,టౌన్ డీఎస్పీ నంబూరి తిరుపతిరావు సూచనలతో ఈ తనిఖీలు చేపట్టినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి తెలిపారు.మత్తు పదార్థాలను అక్రమంగా రవాణా చేసినా,నిల్వ ఉంచినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మత్తు పదార్థాల నియంత్రణలో ప్రజల సహకారం అవసరమని, అనుమానాస్పద సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ తనిఖీల్లో డాగ్ హ్యాండ్లర్ పీసీ శివరాజ్,బ్లూకోట్ సిబ్బంది పాల్గొన్నారు.

లాల్ బహదూర్ నగర్ లో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి:గరిడేపల్లి మండలం లాల్ బహదూర్ నగర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామంలోని అర్హులైన పేద కుటుంబాలకు గ్రామ సర్పంచ్ భోద సైదిరెడ్డి చేతుల మీదుగా ఈ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పారదర్శకంగా ప్రవేశపెట్టిన ఈ నూతన స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేదలకు ఆహార భద్రతతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సులభంగా అందుతాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రేమలత, ఉపసర్పంచ్ నాగమ్మ, వార్డ్ మెంబెర్ జానయ్య చారి, రేషన్ డీలర్ శ్రీనివాస్ తో పాటు గ్రామ లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శాశ్వత అర్చకుడిని నియమించాలి



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: పొనుగోడు గ్రామ ప్రజలు , భక్తులం, గరిడేపల్లి మండలం, సూర్యాపేట జిల్లా.మా గ్రామంలో కొలువై ఉన్న పురాతన శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం ఈ ఆలయ వంశపారంపర్య అర్చకులు కాకులపాటి వంశీకృష్ణ గత కొంత కాలంగా అమెరికాలో స్థిరపడి ఉన్నారు.ఆలయానికి రావడం లేదు.ఆయన తన బంధువు అయిన నరసింహ చారి ని ఇక్కడ ఇంచార్జ్ గా పెట్టారు. అయితే నరసింహ చారి మండలంలోని అప్పన్నపేట వెంకటేశ్వర స్వామి ఆలయం ,హుజూర్ నగర్ మండలం గోపాలపురం అభయాంజనేయ స్వామి ఆలయాలలో పూర్తి స్థాయి అర్చకులుగా ఉన్నారు. దీని వలన మా పొనుగోడు ఆలయంలో ఆయన ఉదయం 5 గంటలకే హడావుడిగా పూజ చేసి తాళం వేసి వెళ్ళిపోతున్నారు.రోజంతా ఆలయం మూసే ఉంటుంది. భక్తులు,నూతన దంపతులు,మొక్కులు ఉన్నవారు ఆలయం తెరిచి లేకపోవడంతో బయట నుండే దండం పెట్టుకొని,పొంగళ్ళు,పాలు బయటే పెట్టి వెళ్తున్నారు.ఇది భక్తుల మనోభావాలను దెబ్బతీస్తుంది.అమెరికాలో ఉంటున్న అర్చకుడిని మరియు ప్రస్తుతం నామమాత్రంగా పూజలు చేస్తున్న ఇంచార్జ్ అర్చకుడిని తొలగించి, మా గ్రామంలోనే నివసిస్తూ, ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులకు అందుబాటులో ఉండే అర్హులైన శాశ్వత అర్చకుడిని నియమించగలరని వేడుకుంటున్నాము.

మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



ప్రజాస్ఫూర్తి, భైంసా: సోమవారం రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఇతర ఉన్నతాధికారుల జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్, సోమవారం నాటి మంత్రుల పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులందరూ సంబంధిత నివేదికలతో సిద్ధంగా ఉండాలన్నారు. మంత్రుల పర్యటనకు తగిన ఏర్పాట్లను చేయాలని పేర్కొన్నారు. ఆయా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించి, పలు కీలక సూచనలు చేశారు. తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించాలని స్పష్టం చేశారు.అధికారులంతా సమయానికి సమావేశానికి హాజరు కావాలని అన్నారు. ఈ సమావేశంలో ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, ఏఎస్పీ సాయికిరణ్ వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు వెడల్పులో నష్టపోతున్న వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ న్యాయం చేయాలి

*** డీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్**

చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి:కొత్తపెల్లి నుండి హుస్నాబాద్ వరకు నాలుగు లైన్ల రహదారిలో ముల్కనూరు నుండి హుస్నాబాద్ వరకు ఇండ్లు కోల్పోతున్న వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ బాధితులతో చర్చించి వారు కోల్పోతున్న నివాస గృహాలకు భూములకు మూడు రెట్ల పరిహారం అందించి సముచిత న్యాయం చేయాలని చిగురుమామిడి మండల కేంద్రంలో నిరాహార దీక్ష చేస్తున్న బాధితులను కలిసి వారికి న్యాయం చేయాలని బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం వారికి మద్దతు తెలిపిన అనంతరం రవీందర్ మాట్లాడుతూ బాధితులు ఎవరు అధైర్యపడవద్దని ప్రభుత్వం ఆదుకునే వరకు బిఎస్పీ పార్టీ అండగా ఉంటుందని రవీందర్ గౌడ్ హామీ ఇచ్చారు.నాలుగు వరుసల రహదారి నేషనల్ హైవే రోడ్డు కాదని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తే పరిస్థితులు ఉంటే అక్కడక్కడ రోడ్డు వెడల్పు తగ్గించవచ్చని తెలిపారు. తాతల ముత్తాతల కాలం నుండి అక్కడే నివాసం ఉంటూ వారు బతుకుతున్నారని,ఒక చిగురు మామిడి మండల కేంద్రంలోని 300పేదల మధ్యతరగతి ఇండ్లు కోల్పోవడం చాలా బాధాకరమని,బాధితులకు న్యాయం చేయకపోతే కనీసం మంత్రి డి పి ఆర్ మార్చాలని, బైపాస్ రోడ్డు ద్వారా ఏర్పాటు చేయాలని బిఎస్పి పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. కొన్ని నేషనల్ హైవే రూట్ లలో డిపిఆర్ మార్చిన సందర్భాలు ఉన్నాయన్నారు.ఒంటెద్దు పోకడ పోతే వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం ప్రజలు చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి సుధాకర్,చిగురుమామిడి బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు శ్రవణ్ కుమార్,బాధితులు ఉన్నారు.

మోటార్ సైకిళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితుల అరెస్ట్

*** రూ.3 లక్షల విలువైన 9 మోటార్ సైకిళ్లు స్వాధీనం.**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి:మోటార్ సైకిళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను గరిడేపల్లి పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి సుమారు రూ.3 లక్షల విలువైన 9 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశంలో గరిడేపల్లి ఎస్సై బి. శ్రీకాంత్ గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.గత నెల 29నరాత్రి కలకోవా గ్రామానికి చెందిన మండవ శివశంకర్ తన (టీఎస్05ఈఎ1171) నంబర్ గల హెచ్ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్పై కీతవారిగూడెం గ్రామంలోని తన మామ ఇంటికి వచ్చి, రాత్రి సమయంలో ఇంటి ముందు బైక్ను నిలిపి నిద్రించాడు. ఉదయం చూడగా గుర్తుతెలియని వ్యక్తులు బైక్ను దొంగిలించినట్లు గుర్తించి గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు గరిడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా శనివారం ఉదయం సుమారు 9:00 గంటలకు గరిడేపల్లి మండలంలోని కల్మల్చెరువు ఎక్స్ రోడ్ వద్ద ఎస్సై బి. శ్రీకాంత్ గౌడ్ ,సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ఇద్దరు యువకులు ఒక మోటార్ సైకిల్పై మిర్యాలగూడ వైపు వెళ్తూ పోలీసులను చూసి తప్పించుకునేందుకు ప్రయత్నించారు.గరిడేపల్లి గ్రామానికి చెందిన తోకల మధు(22) కేమ ముగేష్ కుమార్(26). పొనుగోడు గ్రామానికి చెందినషేక్ జానీపాషా(23) పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించగా మోటార్ సైకిల్ దొంగతనాలకు సంబంధించిన కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి.

దొంగతనాల విధానం.

పోలీసుల విచారణలో నిందితులు గతంలో కూడా మోటార్ సైకిళ్ల దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది. 2024లో మధు, ముగేష్ కుమార్ కలిసి కోదాడ పట్టణంలో ఒక సీబీజెడ్ మోటార్ సైకిల్ను దొంగిలించి వినియోగించినట్లు తెలిపారు. అనంతరం ఈ ఏడాది జూన్ నెల నుంచి మధు, ముగేష్ కుమార్, ఒక మైనర్ బాలుడు కలిసి సూర్యాపేట, మిర్యాలగూడ, దామరచర్ల, రామన్నపేట, నార్కట్పల్లి, కీతవారిగూడెం తదితర ప్రాంతాల్లో మోటార్ సైకిళ్లను దొంగిలించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. దొంగిలించిన బైక్లలో 6 మోటార్ సైకిళ్లను జానీపాషాకు అప్పగించి, వాటిని మరమ్మతులు చేసి విక్రయించేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. మరిన్ని మోటార్ సైకిళ్లు దొంగిలించి తీసుకురావాలని జానీపాషా నిందితులకు రూ.5,000 అడ్వాన్స్గా ఇచ్చినట్లు విచారణలో వెల్లడైంది. దొంగిలించిన మోటార్ సైకిళ్లను విక్రయించి, వచ్చిన డబ్బును అందరూ కలిసి పంచుకోవాలని నిందితులు పథకం వేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. శనివారం ఉదయం మధు, ముగేష్ కుమార్ ఇద్దరూ కీతవారిగూడెం గ్రామంలో దొంగిలించిన ఒక మోటార్ సైకిల్ను పొనుగోడు గ్రామంలో విక్రయించేందుకు ప్రయత్నించారు. అయితే కొనుగోలుదారులు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఆ బైక్ను మధు కార్ షెడ్లో దాచేందుకు తీసుకెళ్తుండగా కల్మల్ చెరువు ఎక్స్ రోడ్ వద్ద పోలీసుల వాహన తనిఖీల్లో పట్టుబడ్డారు. వారి విచారణ ఆధారంగా ఇతర దొంగతనాలకు సంబంధించిన వివరాలను పోలీసులు సేకరించి, జానీపాషాను కూడా అదుపులోకి తీసుకున్నారు. కేసులో మరింత దర్యాప్తు కొనసాగుతున్నది. దొంగతనాలకు సంబంధించిన ఇతర వివరాలు, వాహనాల యజమానులను గుర్తించే ప్రక్రియ కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.ప్రజలు తమ వాహనాలను సురక్షితంగా పార్క్ చేసుకోవాలని, వాహనాలకు తప్పనిసరిగా లాక్ వేసుకోవడంతో పాటు వీలైనంత వరకు సీసీ కెమెరాల పరిధిలో నిలిపి ఉంచాలని పోలీసులు సూచించారు. పోలీసుల అప్రమత్తతతో మోటార్ సైకిల్ దొంగతనాల కేసులో నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్ట్ చేయడంలో సహకరించిన గరిడేపల్లి పోలీస్ సిబ్బందిని అధికారులు అభినందించారు.

పట్టణంలో రోడ్డు భద్రతపై దృష్టి సారించాలని విజ్ఞప్తి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: మహబూబాబాద్ పట్టణంలో రోడ్డు భద్రతపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, రోటరీ క్లబ్ జనరల్ సెక్రెటరీ శంతన్ రామరాజు అన్నారు.పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద వాహనాల వేగ నియంత్రణకు చర్యలు తీసుకుంటే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన సూచించారు. ముడుకొట్ల సెంటర్,ముత్యాలమ్మ సెంటర్,సర్వేపల్లి రాధాకృష్ణ సెంటర్, ఏరియా ఆసుపత్రి, ఎస్పీ ఆఫీస్ రోడ్డు వంటి ప్రాంతాల్లో భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు.రైల్వే అండర్ బ్రిడ్జి, ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని,అధికారులు తగిన సూచిక బోర్డులు,భద్రతా చర్యలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆయన విజ్ఞప్తి చేశారు.పట్టణంలో రోజూ వేలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో,రోడ్డు భద్రతపై అందరూ దృష్టి పెట్టాలని ఆయన పేర్కొన్నారు.

అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

*** ఎఫ్డీఓ రామ్మోహన్**



ప్రజాస్ఫూర్తి , జన్నారం : అడవుల సంరక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎఫ్డిఓ రామ్మోహన్ అన్నారు.జాతీయ వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా రెండో రోజైన శనివారం కవ్వాల్ టైగర్ రిజర్వ్లోని జన్నారం అటవీ డివిజన్ ఇందన్పల్లి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో "ప్రకృతి నడక" కార్యక్రమం నిర్వహించారు.ఈ "ప్రకృతి నడక" నార్లాపూర్ దక్షిణం బీట్ గేటు నంబర్-1 వద్ద నుండి మైసమ్మ కుంట సౌత్ వరకు కాలినడకన వెళ్లారు. ఇందులో ఎండిఓ రామ్మోహన్ తో పాటు అటవీ శాఖ సిబ్బంది, కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం కి చెందిన ఎమ్మెస్సీ విద్యార్థులు 30 మంది, శాతవాహన విశ్వవిద్యాలయం హెచ్ ఓ డి తో పాటు ఐదుగురు ప్రొఫెసర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎఫ్ డి ఓ రామ్మోహన్ మాట్లాడుతూ అడవుల సంరక్షణను ధ్యేయంగా చేసుకుని ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. అడవులను వన్యప్రాణులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇందన్పల్లి ఎఫ్ ఆర్ ఓ బాబా ఖాదర్ వలీ, ఫారెస్ట్ సెక్షన్, బీట్ అధికారులు హన్మంతరావు, పోచయ్య, తన్వీర్ పాషా, భాస్కర్ అటవీ శాఖ సిబ్బంది బేస్ క్యాంపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. స్వర సరిగమ ఆధ్వర్యంలో సినీ గాన వాహిని.

పాత–కొత్త పాటల మధుర సంగమం



ప్రజాస్ఫూర్తి , ఖమ్మం జిల్లా: ఖమ్మం పట్టణంలోని స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో స్వర సరిగమ ఆధ్వర్యంలో 'సినీ గాన వాహిని' సంగీత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వివి రెడ్డి అధ్యక్షతన స్వర సరిగమ అధ్యక్షుడు కాలే జనార్దన్, ఉపాధ్యక్షులు ఎన్ పావని, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం సంగీతాభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. పాత తరం సినీ గీతాల మాధుర్యంతో పాటు, నేటి తరం పాటలను, సమన్వయం చేస్తూ కళాకారులు తమ గాన ప్రతిభను చాటుకున్నారు. ఒకప్పుడు రేడియో, గ్రామఫోన్ రికార్డులు, క్యాసెట్ల ద్వారా ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన పాటలు నాటి జ్ఞాపకాలను మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చాయి. అదే సమయంలో ఆధునిక సంగీత ప్రపంచంలోని కొత్త పాటలు యువతను ఉత్సాహపరిచాయి. సంగీతం తరాలను కలిపే వారధిగా నిలుస్తుందనడానికి ఈ కార్యక్రమం చక్కటి ఉదాహరణగా నిలిచింది. పాత పాటల్లోని సాహిత్య విలువలు, భావోద్వేగాలు, సంగీత నైపుణ్యం ఒకవైపు ఆకట్టుకోగా, కొత్త పాటల్లోని ఆధునిక సంగీత ప్రయోగాలు మరోవైపు అలరించాయి. ఈ సంగీత వేడుక వినోదంతో పాటు కళా, సాంస్కృతిక విలువలను గుర్తుచేసింది.సంగీతాభిమానుల కరతాళధ్వనుల మధ్య కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. స్వర సరిగమ నిర్వాహకులు ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని పలువురు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో స్వర సరిగమ గౌరవ అధ్యక్షులు ఎం గిరిజా దేవి, ప్రముఖ గాయకురాలు కీర్తన,ఎం స్వప్న,పంజా మాలతి నాయుడు, తుంగ వెంకటేశ్వరరావు, గద్దల కుటుంబరావు, భీమాల వినోద్, ఎం ప్రమీల,వి కళ్యాణి,ఎం సురేఖరవి, రమ, శకుంతల, నవీన్, ముల్లపురి లక్ష్మయ్య, జడ్చూరి వెంకటేశ్వర్లు, బి ముత్యం, జి ఎల్లయ్య, జి సుధాకర్, టి దేవమని, కే శ్యామ్సుందర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన్కల్లో సీసీ రోడ్లకు నిధులు

ఎంపీ ఈటల రాజేందర్కు ఎల్లంపేట్ కౌన్సిలర్స్ వినతి



మేడ్చల్, (ప్రజాస్ఫూర్తి): ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని నూతన్కల్ ప్రాథమిక పాఠశాల నుంచి కానుకుంట వరకు, స్మశాన ఘాట్ నుంచి బతుకమ్మ ఘాట్ వరకు సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎంపీ ఈటల రాజేందర్ను కౌన్సిలర్ సద్ది సురేష్ రెడ్డి కోరారు. దీనిపై ఎంపీ సానుకూలంగా స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు చిన్నోళ్ల భాస్కర్, నాతి వేణుగోపాల్ గౌడ్, నాయకులు మల్లికార్జున్, యూనిస్ పాషా, జగదీశ్వర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, జీపన్, ఆనంద్, సుదర్శన్, భూషణం, మహేందర్ రెడ్డి, సురేష్ చారి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

*** రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు టి.కె. శ్రీదేవి**



ప్రజాస్ఫూర్తి, భైంసా:అర్హులైన ఏ ఒక్క ఓటరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు టి.కె. శ్రీదేవి అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాతో కలిసి ఆమె సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని పేర్కొన్నారు. మెరుగైన సమాజ నిర్మాణానికి ఓటు హక్కు పునాది వంటిదన్నారు.ఓటు హక్కు దుర్వినియోగాన్ని అరికట్టడం ఎంత ముఖ్యమో.. అర్హులైన ఒక్క ఓటరూ ఓటు హక్కును కోల్పోకుండా చూడటం అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. జిల్లాలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. బీఎల్ఓలు తప్పనిసరిగా ఓటర్ల ఇళ్లకు స్వయంగా వెళ్లి ధ్రువపత్రాల పరిశీలన చేపట్టాలని ఆదేశించారు.ఓటర్లజాబితా నుంచితొలగించిన ఓట్లకు సంబంధించిన కారణాలను రికార్డుల్లో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ పకడ్బందీగా కొనసాగుతోందని కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. మిగిలి ఉన్న డాక్యుమెంట్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేస్తామని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను పరిశీలకులకు సమగ్రంగా వివరించారు. బీఎల్ఓలు ఓటర్ల ఇళ్లకు వెళ్లి ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ చేపడుతున్నారని తెలిపారు. ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. మిగిలి ఉన్న ఫారాల పరిష్కారం, ఫిర్యాదుల పరిష్కారాన్ని ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నామని వివరించారు. నోటీసుల జారీ ప్రక్రియ పూర్తయిందన్నారు. మరణించిన వ్యక్తుల పేర్లు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన ఓట్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లను గుర్తించి జాబితా నుంచి తొలగించినట్లు కలెక్టర్ తెలిపారు. సమీక్ష అనంతరం రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు టి.కె. శ్రీదేవి, కలెక్టర్ భవేశ్ మిశ్రాతో కలిసి నిర్మల్ పట్టణంలోని కస్బా, నిర్మల్ గ్రామీణ మండలంలోని న్యూ పోచంపాడ్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అక్కడ కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై స్థానిక బీఎల్ఓలను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఓటర్ల నుంచి సేకరించిన ధ్రువపత్రాల పరిశీలన, ఫారాల పరిష్కారం తదితర అంశాలను పరిశీలించారు. ప్రక్రియ కొనసాగుతున్న తీరుపై పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, భైంసా, ఉట్నూర్ సబ్ కలెక్టర్లు అజ్మీరా సంకేత్ కుమార్, ప్రణయ్ కుమార్, ఆర్డీవో దేవీదాస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలలో కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ



ప్రజాస్ఫూర్తి , జన్నారం : రాష్ట్రస్థాయి పోటీలలో కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ కనబరిచారు.డిబేట్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం,వ్యాసరచనల పోటీలో రాష్ట్రస్థాయిలో మూడవ స్థానం.54 వేల రూపాయలను నగదు బహుమతిని విద్యార్థులు గెలుపొందారు. వారధి ఫౌండేషన్ అఫ్ ఇండియా హైదరాబాద్ మరియు రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో గత సెప్టెంబర్ నెలలో నిర్వహించిన డిబేట్ , వ్యాసరచన పోటీలలో డిబేట్ పోటీల్లో రెండవ స్థానం లో , వ్యాసరచన పోటీల్లో మూడో స్థానం లో కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. ఈ సందర్భంగా కిష్టాపూర్ విద్యార్థులకు ఉత్తమ తెలుగు చలనచిత్ర కథానాయకుడు,నంది అవార్డు గ్రహీత, ప్రముఖ హీరో సుమంత్ ద్వారా శనివారం రోజున ఫలితాలు ప్రకటించి జూమ్ మీటింగ్ లో విద్యార్థులతో మాట్లాడుతూ వారిని అభినందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా (చీఫ్ సెక్రటరీగా) పనిచేసి పదవి విరమణ పొందిన మోహన్ కంద ఐఏఎస్ , ఫౌండర్ చైర్మన్ మరియు డైరెక్టర్ అపర్ణ గార్లు రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ,జిల్లా పరిషత్, మోడల్ స్కూల్స్ మరియు ఇతర ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆంగ్ల భాష పైన పట్టు సాధించి అంతర్జాతీయ స్థాయిలో కమ్యూనికేషన్ స్కిల్స్ పైన విద్యార్థులను ప్రగతి సాధించాలనే సంకల్పంతో ప్రతి ఏటా నిర్వహిస్తున్న వ్యాసరచన మరియు డిబేట్ పోటీలలో రాష్ట్రస్థాయిలో మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్ విద్యార్థులు కొత్తపెళ్లి త్రివేద 10 వ తరగతి, మెండే నందిని 10 వ తరగతి,సిలివెరి స్నాజ్ఞశ్రీ, 9వ తరగతి విద్యార్థులు " నిజమైన అభివృద్ధికి కేవలం ప్రభుత్వ చర్యలు మాత్రమే కాకుండా, పౌరుల చురుకైన భాగస్వామ్యం కూడా అవసరం ." అనే అంశం పై జరిగిన డిబేట్

ఆహార భద్రత స్మార్ట్ కార్డులు పేద కుటుంబాలకు భరోసా

సర్పంచ్ చింతకాయల వినోద నాగేశ్వరావు



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : మండల పరిధిలోని సర్వారం గ్రామంలో ఆహార భద్రతా స్మార్ట్ కార్డులు పేదల కుటుంబాలకు భరోసా కల్పిస్తుందని సర్పంచ్ చింతకాయల వినోద నాగేశ్వరావు అన్నారు. వివిధ వార్డుల పరిధిలోని సుమారు 650 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చాక పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసి కడుపునిండా అన్నం పెడుతుందని అన్నారు. పేద కుటుంబాలకు భరోసా కల్పించి కాంగ్రెస్ ప్రభుత్వం మేమున్నామంటూ హామీ ఇస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం అందిస్తుందని తెలిపారు. దేశ చరిత్రలోనే ఈ సన్న బియ్యం పథకానికి ఎంతో ఆదరణ లభిస్తుందన్నారు. సన్న బియ్యం పథకం పంపిణీ కార్యక్రమం పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో హుజూర్‌నగర్ లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అందించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సెల్ఫ్ అడిట్ రిపోర్ట్ లు అందజేస్తాం... రెండు నెలల గడువివ్వండి

*** ట్రస్మా అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి**



హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి:బడ్జెట్ ప్రయివేట్ పాఠశాల యాజమాన్యం స్వయంగా తయారు చేసుకున్న వార్షిక ఆర్థిక ఆడిట్ రిపోర్టులను సమర్పించేందుకు అనుమతినివ్వాలని తెలంగాణ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కు ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. బడ్జెట్ పాఠశాలలు ఇప్పటికే ఆర్థికంగా చితికి ఉన్నాయని చార్టెడ్ అకౌంట్ట్లతో ఆడిట్ రిపోర్ట్ లు చేయించడం మరింత ఆర్థిక భారం అవుతుందన్నారు.ఇప్పటికే ప్రభుత్వ సూచనల మేరకు తమ పాఠశాలల ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. ఆర్థిక భారాన్ని మోయలేని పరిస్థితిలో తాము సెల్ఫ్ ఆడిట్ రిపోర్ట్ ను సబ్మిట్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇందుకు మరో రెండు నెలల గడువును ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలల పై ఫిర్యాదులను కోరుతూ ఆన్లైన్ పోర్టల్ ను తీసుకురావడం కూడా అభ్యంతరకరమన్నారు. పాఠశాలలతో సంబంధం లేని వ్యక్తులు కూడా తప్పుడు ఫిర్యాదులు చేసే అవకాశం ఉందని వాపోయారు. ఇబ్బందులు కలిగించే విధంగా ఉన్నటువంటి అంశాలపై సమగ్రంగా మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎస్పీఆర్ హైస్కూల్' యాజమాన్యం పై డీఈవో ఆగ్రహం

*** కోర్టు ఆదేశాలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు:**

*** విద్యాశాఖ ఉత్తర్వులు**



ప్రజాస్ఫూర్తి, నల్గొండ: నల్లగొండ పట్టణంలోని డీవీకే రోడ్డు, కొండ మల్లేపల్లిలలో సర్వేపల్లి రాధాకృష్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న 'ఎస్పీఆర్ హైస్కూల్' అక్రమ నిర్వహణపై జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) పి. సుశీంద్ర రావు తీవ్రంగా స్పందించారని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకుడు జాతీయ అధ్యక్షుడు కేతావత్ బాబురామ్ నాయక్, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కలకుంట్ల వినోదాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీఐఎస్ఎస్ సమర్పించిన పక్కా ఆధారాలు, వినతిపత్రాల ఆధారంగా జిల్లా విద్యాశాఖ అధికారిక ప్రొసీడింగ్స్ విడుదల చేసిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీఐఎస్ఎస్ నాయకులు మాట్లాడుతూగౌరవ తెలంగాణ హైకోర్టు తీర్పు ఆదేశాల ప్రకారం 'ఎస్పీఆర్' అనే పేరును ఉపయోగించకూడదని గతంలోనే స్పష్టమైన ఆదేశాలు వెలువడ్డాయని గుర్తుచేశారు. సదరు పాఠశాల యాజమాన్యం 'ఎస్పీఆర్' అనే పదం లేకుండా నూతన పేరు మార్పు కోసం దరఖాస్తు చేసుకోవాలని విద్యాశాఖ ఆదేశించినప్పటికీ, 45 రోజుల చట్టబద్ధమైన గడువు ముగిసినా ఎలాంటి ప్రతిపాదనలు సమర్పించకుండా యాజమాన్యం బేఖాతరు చేసిందని జిల్లా విద్యాశాఖాధికారి తమ ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారని వివరించారు. ఇప్పటికైనా 'ఎస్పీఆర్' అనే పేరు వాడకుండా తక్షణమే పేరు మార్పు ప్రతిపాదనలు పంపాలని, లేనిపక్షంలో తలెత్తే తీవ్ర చట్టపరమైన పరిణామాలకు కరస్పాండెంట్ వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని పాఠశాల గుర్తింపు రద్దు కోసం ఆర్జేడీఎస్ఈ హైదరాబాద్ కార్యాలయానికి తదుపరి నివేదిక పంపుతామని డీఈవో ప్రొసీడింగ్స్‌లో గట్టిగా హెచ్చరించినట్లు వారు వెల్లడించారు. కలెక్టరేట్ ప్రజావాణి లో కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు అలాగే హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేస్తామని హెచ్చరించారు.

స్టోర్‌రూమ్, తరగతి గది వేర్వేరుగా ఏర్పాటు చేయాలి

*** కలెక్టర్, ఎమ్మెల్యే చొరవ చూపాలి: ఏఐఎస్ఎఫ్**



భూపాలపల్లి, (ప్రజాస్ఫూర్తి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 15వ వార్డు కాకతీయ కాలనీ పరిధిలో అంగన్‌వాడీ కేంద్రానికి నూతన భవనం నిర్మించి, మౌలిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసఫ్ డిమాండ్ చేశారు. చిన్నారులకు విద్య, పోషకాహారం, ప్రాథమిక సంరక్షణ అందించాల్సిన కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేకపోవడం ఆందోళనకరమన్నారు.అంగన్‌వాడీ కేంద్రానికి ప్రత్యేక భవనం, తాగునీరు, మరుగుదొడ్లు, స్టోర్‌రూమ్ తదితర సౌకర్యాలు కల్పించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం పిల్లలు చదువుకునే గది, స్టోర్‌రూమ్ ఒకే గదిలో ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఆహార పదార్థాలు, ఇతర సామగ్రిని కూడా అదే గదిలో నిల్వ చేయాల్సి రావడంతో స్థలాభావం ఏర్పడుతోందన్నారు.కేంద్రంలో విధులు నిర్వహించాల్సిన ఉపాధ్యాయురాలు సుమారు ఏడాది కాలంగా సెలవులో ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని జోసఫ్ తెలిపారు. సుదీర్ఘకాలం సిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్ల చిన్నారుల విద్యా కార్యకలాపాలు, పోషకాహార కార్యక్రమాల నిర్వహణపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారుల ప్రారంభ విద్య, పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణతో పాటు వారి మానసిక, శారీరక అభివృద్ధికి పునాది వేసే కేంద్రాలని పేర్కొన్నారు. కనీస మౌలిక వసతులు కల్పించడంతోపాటు సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని నేరెళ్ల జోసఫ్ విజ్ఞప్తి చేశారు.



అంగన్‌వాడీ సిబ్బంది సేవలు అభినందనీయం

*** చిన్నారుల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ అవసరం: చందుపట్ల కీర్తిరెడ్డి**

భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్య విషయంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ఘనపూర్ మండలం చెల్పూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాలు 1, 2, 3లో శనివారం కార్యక్రమం నిర్వహించారు.మండల కన్వీనర్ మంద మహేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కీర్తిరెడ్డితో పాటు భాజపా మాజీ జిల్లా అధ్యక్షుడు వెన్నంపల్లి పాపన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో సేవలందిస్తున్న టీచర్లు, ఆయాలను శాలువాలతో సన్మానించి అభినందించారు.కీర్తిరెడ్డి మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. చిన్నారులకు సమతుల్య పోషకాహారం అందించడంతోపాటు గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతం, పోషకాహార కార్యక్రమాలు, మహిళలు, చిన్నారుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ఇన్‌ఛార్జి ఉష, జిల్లా అధ్యక్షురాలు బూర పద్మ, భాజపా జిల్లా కార్యదర్శి శివనాత్రి వేణు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సయ్యద్ గాలిఫ్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మాదాసు మొగిలి, వార్డు సభ్యుడు కుక్కమూడి రమేష్, భాజపా మండల నాయకులు వేముల రమేష్‌గౌడ్, వడ్డం రాజశేఖర్, డాకూరి కృష్ణారెడ్డి, రామారావు, మై భారత్ జిల్లా కన్వీనర్ ఎర్ర రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ జిల్లా అనంతగిరి ఘాట్ రోడ్డులో ఘోర బస్సు ప్రమాదం

*** నలుగురు మృతి, 40 మందికి గాయాలు**



వికారాబాద్,ప్రజాస్ఫూర్తి:వికారాబాద్ అనంతగిరి ఘాట్ రోడ్డులో దారుణ బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. ఉదయం దాదాపు 11:00 గంటల సమయంలో సంగారెడ్డి నుంచి తాండూరు వైపు వెళ్తున్న బస్సు తీవ్ర ప్రమాదానికి గురైంది. బస్సులో ప్రమాద సమయంలో దాదాపు 40 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు నలుగురు ప్రయాణికులు మరణించినట్లు అధికారులు ధృవీకరించారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు, అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని బాధితులను రక్షించారు.గాయపడిన ప్రయాణికులను వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు డాక్టర్లు మరియు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ఆసుపత్రిలో నేరుగా పర్యవేక్షిస్తున్నారు.అవసరమైన బాధితులను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు తరలించడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

పట్టభద్రులకు రాజకీయ పార్టీలు విస్తృత అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ, ప్రజాస్ఫూర్తి : వరంగల్ - ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు జాబితాలో అర్హులైన పట్టభద్రులు ఫారం 18 ద్వారా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవె న్యూ) బెన్ షా లోమ్ తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల తో సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు నిబంధనలు, దరఖాస్తు విధా నం, గడువు తదితర అంశాలను కలెక్టర్ వివరించారు. 2026నవంబర్ 1 నాటికి కనీసం మూడేళ్ల క్రితం డిగ్రీ పూర్తిచేసిన అర్హులు ఫారం 18ను ఏ.ఈ.ఆర్.ఓలకు లేదా నియమిత అధికారికి సమర్పించా లని తెలిపారు. దరఖాస్తుతో విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు, అవసరమైన ఇత ర పత్రాలు జత చేయాలని సూచించా రు.పాత పట్టభద్రుల ఓటరు జాబితాలో పేరు ఉన్నప్పటికీ, ప్రస్తుత నూతన జా బితా తయారీ ప్రక్రియలో నిర్దేశిత విధా నం ప్రకారం తిరిగి దరఖాస్తు చేసుకోవ డం తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశా రు.అర్హులైన పట్టభద్రులకు ఈ విషయం పై రాజకీయ పార్టీల ప్రతినిధులు విస్తృ త అవగాహన కల్పించి, నిర్దిష్ట గడువు లో దరఖాస్తులు సమర్పించేలా సహక రించాలని కోరారు. ఓటరు జాబితా త యారీ పారదర్శకంగా,నిబంధనల మేర కు జరిగేలా అధికారులు, రాజకీయ పా ర్టీల ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వారు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి అధికారిక వె బ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సమావేశంలో ఎన్నికల విభా గం సూపరింటెండెంట్ శ్రీధర్ తోపాటు కాంగ్రెస్ ప్రతినిధులు ఉడుత రవి యా దవ్, భాస్కర్, బీఆర్ఎస్ ప్రతినిధి రావె ల రవి, బీజేపీ ప్రతినిధి బి.జగదీష్, సీపీ ఎం ప్రతినిధి జోగు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఒంటెద్దు నరసింహారెడ్డి

గరిడేపల్లి ,ప్రజాస్ఫూర్తి: గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతి రెడ్డి సత్యనారాయణ రెడ్డి తండ్రి స్వర్గీయ దొంతి రెడ్డి వీరారెడ్డి , పాత అప్పన్నపేట బీఆర్ఎస్ నాయకులు ఎల్లుట్ల రమేష్ వెంకటేశ్వర్లు తల్లి స్వర్గీయ ఎల్లుట్ల లక్ష్మమ్మ కొద్దిరోజుల క్రితం మరణించారు.వారి చిత్రపటానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ హుజూర్‌నగర్ మార్కెట్ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, నేరేడుచర్ల మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, ఎల్బీనగర్ సర్పంచ్ బోధ సైదిరెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాశెట్టి శ్రీహరి, హుజూర్‌నగర్ మార్కెట్ మాజీ డైరెక్టర్ పిడమర్తి అంజి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ సైదులు విటి నాయక్,మండవ వెంకటేశ్వర్లు ఇంజమూరి వెంకటేశ్వర్లు సోమయ్య సంజీవ గోపాల్ అమరారపు సతీష్ తదితరులు ఉన్నారు

యువతులు స్వయం ఉపాధి సాధించి కుటుంబాలకు అండగా నిలవాలి

*** ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**



ప్రజాస్ఫూర్తి, భైంసా:యువతులు ఏదో ఒక వృత్తిలో నైపుణ్యం సాధించి స్వయం ఉపాధి పొందుతూ తమ సొంత కాళ్లపై నిలబడాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. భైంసా పట్టణంలోని శ్రీ షిరిడి సాయి సేవా సొసైటీ ఆధ్వర్యంలో వృత్తినైపుణ్య శిక్షణ పూర్తి చేసుకున్న యువతులకు నిర్వహించిన సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న యువతులకు ఎమ్మెల్యే సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో యువతులకు వృత్తి నైపుణ్యం ఎంతో అవసరమని అన్నారు. ఒక నైపుణ్యాన్ని నేర్చుకుంటే ఎక్కడైనా ఉపాధి పొందడంతో పాటు స్వయం ఉపాధి ద్వారా కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవచ్చని తెలిపారు. యువతులు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నుంచి అందించే కుట్టు మిషన్లు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. యువతులకు ఉపాధి కల్పించే దిశగా వృత్తి నైపుణ్య శిక్షణ అందిస్తున్న శ్రీ షిరిడి సాయి సేవా సొసైటీ సేవలను ఎమ్మెల్యే అభినందించారు. యువతులు శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భైంసా మున్సిపల్ చైర్మన్ తుమ్మోల్ల దత్తాత్రి, ఎస్ ఆర్ టి, ఆర్ ఐ చైర్మన్ కిషోర్ రెడ్డి,స్థానిక కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, మహిళలు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ సీఎంలు బ్యాలెట్ ఎన్నికలకు సిద్ధమా?



హైదరాబాద్: హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, కేరళం రాష్ట్రాల సీఎంలతో రాజీనామా చేయించి బ్యాలెట్ ఎన్నికలకు వచ్చే ధైర్యం కాంగ్రెస్ పార్టీకి ఉందా? అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. 'ఈవీఎంల వల్లే కాంగ్రెస్ పార్టీ కేరళం, తెలంగాణ, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో గెలిచింది కదా? మరి ఆ నాలుగు రాష్ట్రాల సీఎంలు రాజీనామా చేసి కాంగ్రెస్ ప్రభుత్వాలను రద్దు చేసి బ్యాలెట్ పేపర్లతో మళ్లీ ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమా? పదేపదే ఈవీఎంల గురించి, సర్ గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు నా సవాల్‌ను స్వీకరించాలి. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌కు భాజపాకు ఏం సంబంధం? ఇండీ కూటమికి జనాదరణ లేదు. ముంబయి, దిల్లీ ఆందోళనలకు జనం పెద్దగా రాకపోవడమే దీనికి నిదర్శనం. ప్రపంచమంతా కెప్టెన్ స్మిత్ మచ్చర్ ధైర్యసాహసాలను కొనియాడుతుంటే రాహుల్, కాంగ్రెస్ నేతలు కనీసం స్పందించకపోవడం దారుణం. దిల్‌సుఖ్‌నగర్ సంతోషీమాత దేవాలయంలో దాడి హేయం. హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దాడికి పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకుంటే ఈ పరిస్థితి రాదు' అని సంజయ్ పేర్కొన్నారు.

జీవోల అమలు ఏదీ?.. సర్కార్ వైఖరిపై ఆర్ఎంపీల సమరభేరి!

*** డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత**



ప్రజాస్ఫూర్తి, భైంసా:గ్రామీణ ప్రాంత ప్రజల ప్రాణాలు కాపాడుతున్న ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యల పట్ల పాలకులు అనుసరిస్తున్న తీరుపై దిలావర్‌పూర్ మండల ఆర్ఎంపీ/పీఎంపీ అసోసియేషన్ నాయకులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ తక్షణమే శిక్షణనిచ్చి, అధికారికంగా గుర్తింపు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రాజేష్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అరకొరగా ఉన్న పల్లెల్లో, అర్ధరాత్రి వేళల్లో సైతం ప్రాథమిక చికిత్స అందిస్తూ తమ జీవితాలను పణంగా పెడుతున్నామని స్పష్టం చేశారు. 2009లో జారీ చేసిన జీవో నంబర్. 1273/429) ప్రకారం శిక్షణ ఇచ్చి గుర్తింపు ఇస్తామన్న హామీ ఇప్పటికీ నెరవేరకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని నిలదీశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కాలయాపన చొరవను పక్కనపెట్టి, అర్హులైన ఆర్ఎంపీ, పీఎంపీలకు తక్షణమే శిక్షణనిచ్చి గుర్తింపు ఇవ్వాలని, లేని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తమ వినతిని వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూడాలని డిప్యూటీ తహసీల్దార్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శివశరణ్, కార్యదర్శి ధనంజయ్, ఉపాధ్యక్షులు వెంక గారి భూమయ్య, కన్న సాయన్న, రవి, సంయుక్త కార్యదర్శి లు ప్రభాకర్, భీమేష్, సాయినాథ్, సురేందర్ రెడ్డి, సభ్యులు మురళి, సబ్జల్ అలీ, రమణారెడ్డి. అశోక్, మోహన్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు,

ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చేందుకు నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

*** బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



కుత్బుల్లాపూర్,ప్రజాస్ఫూర్తి : ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చేందుకు నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు ద్వారా అభివృద్ధికి మరింత తోడ్పాటు లభిస్తుందని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. సీఎంసీ దుండిగల్ సర్కిల్ పరిధి భౌరంపేట్ లక్ష్మీనగర్ కాలనీలో విద్యుత్ సరఫరా సమస్యను పరిష్కరించేందుకు నూతనంగా నాలుగు నాలుగు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయగా,మాజీ కౌన్సిలర్ మురళీ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ట్రాన్స్ఫార్మర్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ విచ్చేసి ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పాటు దుండిగల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ ప్రసూన, పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, ధర్మా రెడ్డి, కాలనీ వాసులు తిరుపతి రెడ్డి, దిలీప్, సూరిబాబు, శ్రీనివాస్ రెడ్డి, చారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

*** బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



కుత్బుల్లాపూర్,ప్రజాస్ఫూర్తి:ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా చేపడుతున్న అభివృద్ధిలో భాగంగా శనివారం 277 మహాదేవపురం డివిజన్ లోని షిరిడి హిల్స్లో దాదాపు 82.50 లక్షల వ్యయంతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు,బీటీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమహాదేవపురం డివిజన్లోని షిర్డీ హిల్స్ కాలనీ లో సీసీ రోడ్లు, బిటీ రోడ్లు, పార్కుల అభివృద్ధికి, డివైడర్ల ఏర్పాటు వంటి మౌలిక వసతుల అభివృద్ధితో 80 శాతం పనులు పూర్తి చేశామని, మిగిలిపోయిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. డివిజన్ లోని అన్ని కాలనీలలో మౌలిక వసతులను అభివృద్ధిలో భాగంగా గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి త్రాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణంతో ఎంతో అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా మహదేవపురం డివిజన్ లోని అన్ని కాలనీలలో పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి సత్య బాబు, కోశాధికారి బాలకిషన్, సలహాదారులు పీవీఆర్ యశస్వి, మధుసూదన్, ఉపాధ్యక్షులు బ్రహ్మా రెడ్డి, వేణుగోపాల్ చారి, రాజేష్, సభ్యులు శివ, రవి, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో 09వ పోషణ మాసం



గరిడేపల్లి ,ప్రజాస్ఫూర్తి:గరిడేపల్లి మండల పరిధిలోని గారకుంటతండ గ్రామం లోగల అంగన్వాడీ కేంద్రంలో 09వ పోషణ మాసం కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ నాయక్ పాల్గొని పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న బట్టలు పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు అవసరమైన అన్ని రకాల పోషక ఆహారాలను అందించడం సంతోషకరమైన విషయమన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గౌతమి సుధాకర్, వార్డు సభ్యులు జలేంధర్, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు వెంకన్న, అంగన్వాడీ టీచర్లు కవిత, సునీత, ఏఎన్ఎం, ఆశా కార్యకర్త భవాని తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రూ.300 కోట్లతో 5 వేల ఇళ్లు

మంత్రి పొంగులేటి

సత్తుపల్లి: ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో తాన్లా ఫౌండేషన్ ఎండీ దాసరి ఉదయ్‌కుమార్‌రెడ్డి సహకారంతో రూ.300 కోట్లతో 5వేల ఇళ్లు నిర్మించబోతున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. సత్తుపల్లి మండలం గంగారంలోని తాన్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామీణ ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో అధునాతన సాంకేతికతతో ఏర్పాటు చేసిన ల్యాబొరేటరీ సర్వీసెస్‌ను శనివారం ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, జారె ఆదినారాయణలతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు గంగారాన్ని దత్తత తీసుకున్నానని, అయితే ఆశించిన మేరకు అప్పట్లో అభివృద్ధి చేయలేకపోయాయన్నారు. ప్రస్తుతం ఈ గ్రామంలో పేదలు ఉన్నారని, ఇళ్ల స్థలాలు ఇస్తే తాన్లా ఫౌండేషన్ ద్వారా ఎన్ని వందల ఇళ్లు అయినా నిర్మిస్తానని ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారని పేర్కొన్నారు.

పాటతో మొదలైన నా ప్రయాణం..

సక్సెస్ స్టోరీ **మానసి పరేఖ్**



సింగింగ్‌తో మొదలైన ఆమె కెరీర్.. యాక్టింగ్‌తో కొత్త మలుపు తీసుకుంది. ఇప్పుడు రెండింటిలోనూ సక్సెస్‌ఫుల్‌గా దూసుకెళ్తోంది. లేటెస్ట్‌గా 'జమ్‌కుడి' అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకొచ్చింది. ఈ సినిమా కోసం ఆమె టైటిల్ ట్రాక్ కూడా పాడింది. ఇంతకీ ఆమె ఎవరంటే... గుజరాతీ యాక్ట్రెస్ మానసి పరేఖ్. "ఇంతకుముందు కూడా నా సినిమాలకు నేను పాడా. 'కచ్ ఎక్స్‌ప్రెస్'లో 'కంగ్రాచ్యులేషన్స్' అనే పాట. నేను నటించిన సినిమాలో పాట కూడా పాడడం చాలా హ్యాపీగా అనిపిస్తుంది" అంటోంది మానసి పరేఖ్. ఆమె సక్సెస్‌ఫుల్ జర్నీ గురించి మరిన్ని ముచ్చట్లు తెలుసుకుందాం.

నేను పుట్టింది గుజరాత్‌లో. పెరిగింది ముంబైలో. కాబట్టి రెండింటితో నాకు చాలా కనెక్షన్ ఉంటుంది. చిన్నప్పటి నుంచే మ్యూజిక్ అంటే ప్యాషన్. దాంతో అప్పుడే పాటలు పాడడంలో శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టా. స్కూల్ ఈవెంట్స్, రియాలిటీ షోలు వంటి వాటిల్లో యాక్టివ్‌గా పార్టిసిపేట్ చేశా. దాంతో మంచి పేరొచ్చింది. ఒకసారి ఒక షోకి సెలక్ట్ అయితే, అక్కడి నుంచి మరో అవకాశం దక్కేది. అలా వరుసగా ఎనిమిది టీవీ షోల్లో పార్టిసిపేట్ చేశా. వాటితోపాటు అడ్వర్టైజ్‌మెంట్స్‌లో కూడా కనిపించేదాన్ని. ఒకసారి ఫేమ్ వచ్చిందంటే.. వాళ్లు ఒక రంగంలోనే కాదు, వివిధ రంగాల్లో తమ టాలెంట్ ప్రూవ్ చేసుకునే అవకాశం కూడా వస్తుంది. నా విషయంలోనూ అదే జరిగింది. హిందీ, గుజరాతీ సినిమాలు, షార్ట్ ఫిల్మ్స్ ద్వారా నటనలోకి అడుగుపెట్టా. నాకు నటనలో నా స్కిల్స్ పెంచుకోవడానికి టీవీ షోలు ఉపయోగపడ్డాయి. అది కాకుండా నేను న్యూయార్క్‌లోని 'లీ స్ట్రాస్‌బర్గ్ థియేటర్ అండ్ ఫిల్మ్ ఇనిస్టిట్యూట్'లో

20 ఏండ్ల అనుబంధం

టెలివిజన్ ఇండస్ట్రీతో నాకు 20 ఏండ్ల అనుబంధం ఉంది. అక్కడ ఎన్నో విలువైన పాఠాలు నేర్చుకున్నా. టీవీలో పనిచేసేవాళ్లు ఎలాంటి పరిస్థితుల్లోనైనా తమ పని పూర్తి చేయాల్సి ఉంటుంది. వాళ్ల ఎమోషన్స్ అన్నీ పక్కన పెట్టి నటించాలి. అదెలా ఉంటుందంటే.. మిలిటరీ ట్రైనింగ్‌లా ఉంటుంది అనిపించింది నాకు. ఎన్ని పనులున్నా, ఎలాంటి సమస్యలున్నా ప్రతి రోజు మాటింగ్‌కి వెళ్లాల్సిందే. ఎలాంటి సిచ్యుయేషన్‌లో అయినా స్థిరంగా ఉండడం టెలివిజన్ నాకు నేర్పించింది. నాకున్న స్కిల్స్‌ను నేను రకరకాలుగా ఉపయోగించుకున్నా. టీవీలో నేను చాలా సవాళ్లు ఎదుర్కొన్నా. నేను 'గులాల్' అనే పాపులర్ షో చేశాను. ఆ షో సెట్ మా ఇంటికి గంటన్నర జర్నీ దూరంలో ఉంటుంది. అంటే, నేను అక్కడికి వెళ్లిరావడానికి జర్నీకి మూడు గంటలు టైం పట్టేది. పెట్టో 14 గంటలు ఉండాల్సి వచ్చేది. మొత్తంగా ప్రతిరోజు నేను 17 గంటలు కష్టపడేదాన్ని. ఏడు గంటలు మాత్రమే నిద్రపోయేదాన్ని. అలా ఒక సంవత్సరం పాటు చేశాను. అయితే, ఆరునెలలు గడిచాక ఒత్తిడి వల్ల హెల్త్ పాడయ్యింది. డాక్టర్ దగ్గరకి వెళ్తే నా ప్రొఫెషన్ గురించి అడిగారు. ఎందుకంటే అప్పటికీ నా కళ్ల చుట్టూ డార్క్ సర్కిల్స్ ఉన్నాయి. కాళ్లు వాచిపోయాయి. చెప్పాలంటే నా ప్రొఫెషన్‌కి నేను ఇలా ఉంటే పనిచేయలేను. అలాంటి సిచ్యుయేషన్‌ని దాటుకుని ఇక్కడి వరకు వచ్చా.

కూతురుకి అంతే ఇంపార్టెన్స్ ఇస్తా


వర్క్‌ని, పర్సనల్ లైఫ్‌ని బ్యాలెన్స్ చేయడం చాలా కష్టం అనుకునేదాన్ని. ఇప్పుడు నా ప్రియారిటీలు ఏంటీ? అనేది నాకు తెలుసు కాబట్టి ఆ విధంగా మెయింటెయిన్ చేస్తున్నా. నా వర్క్‌కి ఎంత ఇంపార్టెన్స్ ఇస్తానో, నా కూతురుకి అంతే ఇంపార్టెన్స్ ఇస్తా. అమ్మ అంటే ఇంట్లో కూర్చుని పిల్లల్ని మాత్రమే చూసుకోవాల్సిన పనిలేదు. నేను సినిమాల్లోకి వచ్చి ఏడున్న ఏండ్లు అవుతుంది. నా కూతురు పుట్టాక, నేను ఏడు సినిమాల్లో నటించా. అంటే, ఏడాదికొక సినిమా చేశా అనుకోవచ్చు. అలా నేను వర్క్, ఫ్యామిలీ రెండింటినీ సమానంగా చూస్తా.

'జమ్‌కుడి'.. మర్చిపోలేని సక్సెస్

జమ్‌కుడి సినిమాలో నాది లీడ్ రోల్. అయితే మ్యూజిక్ డైరెక్టర్ ఒక పాట నువ్వు పాడాలని చెప్పారు. పాట అంటే నాకు ఎప్పుడూ ఇష్టమే కాబట్టి ఒప్పుకున్నా. సినిమాలో నటించడం, పాడడం వల్ల నేను క్యారెక్టర్‌కి బాగా కనెక్ట్ అయ్యా. పాటకు ఆడియెన్స్ నుంచి వస్తున్న రెస్పాన్స్ చూస్తే చాలా హ్యాపీగా అనిపిస్తుంది. గ్లోబల్‌గా వైరల్ అవ్వడం మరింత ఉత్సాహాన్నిస్తోంది. ఇవన్నీ చేయగలుగుతున్నా కాబట్టి నా జర్నీ సంతృప్తికరంగా ఉంది. ఈ సినిమాని మా ఆయన పార్థివ్ గోహిల్ ప్రొడ్యూస్ చేశారు. తను నాలాగే యాక్టర్, సింగర్ కూడా. ఈ సినిమా కథ వినప్పుడే నా క్యారెక్టర్ డిసైడ్ చేశారు. ఆ సినిమా హిట్ అవుతుంది అనుకున్నాం. కానీ గుజరాతీ సినిమాల్లో ఈ ఏడాది బెస్ట్‌గా నిలుస్తుంది అనుకోలేదు. పది రోజుల్లో 8.5 కోట్లు కలెక్ట్ చేసింది. గుజరాతీ సినిమా గొప్పదనం ఏంటో నిరూపించింది అని గర్వంగా చెప్తా.

బ్యూటీ

ముఖ సౌందర్యం కోసం..





కీరా – అలోవెరాతో..

ఒక టేబుల్ స్పూన్ అలోవెరా జెల్‌లో పావు టీస్పూన్ కీరదోస తురుము వేసి బాగా కలపాలి. ఆ ప్యాక్‌ని ముఖం, మెడ భాగాలకు పూసుకోవాలి. పావుగంట తర్వాత గోరువెచ్చని నీటితో ముఖం కడుక్కుంటే కాంతివంతంగా ఉంటుంది.



పాలు–తేనెలతో..

ఒక టీస్పూన్ తేనెలో రెండు టీస్పూన్లు పచ్చి పాలు కలపాలి. ఆ రెండూ బాగా మిక్స్ అయ్యేలా కలపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి రెండు లేదా మూడు నిమిషాలు మర్దన చేయాలి. ఆ తర్వాత గోరు వెచ్చని నీళ్లతో ముఖాన్ని కడగాలి. పాలు, తేనెల ఫేస్‌వాష్ వాడితే స్కిన్ కాంతివంతంగా మారుతుంది. జిడ్డు తొలగిపోతుంది. సెన్సిటివ్ స్కిన్ ఉన్న వాళ్లకు ఇది చాలా బాగా పనిచేస్తుంది.



ఏఐతో బరితెగించారు

జాన్వీ కపూర్ డీప్ ఫేక్ వీడియో
చుట్టమల్లే.. పాటను ఏఐతో అశ్లీలంగా మార్ఫింగ్
తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎన్టీఆర్
ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదంటూ
జూనియర్ ఎన్టీఆర్ హెచ్చరిక



ఏఐని అడ్డం పెట్టుకొని కొంతమంది డీప్ ఫేక్ వీడియోలు సృష్టించి తెలుగు సినిమా హీరో హీరోయిన్లకు తలవంపులు తెచ్చారు. దేవర సినిమాలోని చుట్టమల్లే సాంగ్‌లోని విజువల్స్‌ను కొందరు ఏఐ సాయంతో మార్ఫింగ్ చేశారు. జాన్వీ కపూర్‌ను అసభ్యకరంగా చిత్రీకరించారు. పైగా ఈ కంటెంట్ ను ఇన్ బాక్స్ ల్లోకి షేర్ చేశారు. జాన్వీ కపూర్‌ను చాలా అసభ్యకరంగా చిత్రీకరించారు. ఈ మార్ఫింగ్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఈ డీప్ ఫేక్ వీడియోపై ఎన్టీఆర్ రియాక్ట్ అయ్యారు. "మహిళలను దేవతలుగా, తల్లులుగా పూజించే ఈ నేలపై మాతృదేవోభవ అనేది కేవలం ఒక సామెత మాత్రమే కాకుండా మన సంస్కృతిలో ఓ భాగం. ఈ నేలపై ఒక మహిళను కించపరచడానికి ఏఐ ని దుర్వినియోగం చేసే స్థాయికి కొంత మంది దిగజారిపోయారు. ఆధునిక సాంకేతికతతో ఇలాంటి నీచమైన పనిచేయడం మాటల్లో చెప్పలేనంత జుగుప్సకరంగా అనిపిస్తోంది. ఈ వీడియో వెనుక ఉన్న ఎవరినీ వదిలిపెట్టను.ఈ డీప్ ఫేక్ వీడియోను క్రియేట్ చేసిన వారిపై సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాను. దయచేసి ఇటువంటి మార్ఫింగ్ కంటెంట్‌ను చూడకండి, షేర్ చేయకండి ఈ మార్ఫింగ్, డీప్ ఫేక్ వీడియోలపై ప్రభుత్వాలు స్పందించాలి. ఏఐ దుర్వినియోగాన్ని అరికట్టడానికి కఠినమైన నిబంధనలను తీసుకురావాలని నేను గట్టిగా కోరుతున్నాను" అని ఎన్టీఆర్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ ట్వీట్ వైరల్ అవుతోంది. మార్ఫింగ్ వీడియోపై జాన్వీకపూర్ కూడా రియాక్ట్ అయ్యింది. లీగల్‌గానే తాను యాక్షన్ తీసుకుంటానని చెప్పింది.



రజనీతో శ్రీలీల
ధర్మన్‌లో స్పెషల్ సాంగ్

రజనీకాంత్ హీరో రాశీఖన్నా, సిమ్రాన్ కీలక పాత్రల్లో నటిస్తున్నపాన్ ఇండియా సినిమా ధర్మన్ లో.. శ్రీలీల స్పెషల్ సాంగ్ లో కనిపించనుంది. ఈ పాటను ఇటీవలే రజనీకాంత్, రాశీఖన్నా, రామ్‌పోతినేని, శ్రీలీలలపై డైరెక్టర్ షూట్ చేసినట్లు సమాచారం.ఈ స్పెషల్ సాంగ్ కోసం అనిరుధ్ మంచి మాస్ ట్యూన్‌ను కంపోజ్ చేసినట్లు సమాచారం. అల్లు అర్జున్ పుష్ప 2 తర్వాత మరోసారి శ్రీలీల స్పెషల్ సాంగ్‌లో కనిపించబోతుండటం ఆసక్తికరంగా మారింది. రజనీకాంత్ సినిమాలో ఛాన్స్ కావడంతో రెమ్యూనరేషన్ గురించి కూడా ఆలోచించకుండా ఈ స్పెషల్ సాంగ్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. రామ్‌పోతినేని విలన్‌గా కనిపించబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది.ప్రస్తుతం ధర్మన్ షూటింగ్ మైసూర్‌లో జరుగుతోంది.



ఓటీటీలోకి ఎపిక్

లిప్ లాక్ లు, బోల్డ్ సీన్లతో రూపొందించిన జెన్ జీ స్టోరీ ఎపిక్ వచ్చే శుక్రవారం నుంచి ఓటీటీలోకి రానున్నది. ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటించిన ఈ సినిమాకు ఆదిత్య హాసన్ దర్శకత్వం వహించారు. కాగా బాక్సాఫీస్ వద్ద ఎపిక్.. పెద్దగా కలెక్షన్లు దక్కించుకలేకపోయింది. తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో 15 కోట్ల రూపాయలతో రూపొందించిన ఈ చిత్రం థియేటర్లలో పది కోట్ల లోపే వసూళ్లను దక్కించుకుంది. 90 వ దశకంలో మధ్యతరగతి జీవితం ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించారు. ఆదిత్య సినిమాల్లో డైరెక్టర్‌గా స్థిరపడాలని కలలు కంటాడు. కానీ తండ్రి ఒత్తిడి వల్ల ఇష్టం లేకపోయినా ఉన్నత చదువుల కోసం లండన్ వెళతాడు. అక్కడ ఆదిత్యకు కడలి పరిచయమవుతుంది. ఇద్దరూ ఒకే రూమ్‌లో ఉంటారు. వారి మధ్య పరిచయం ప్రేమకు దారితీస్తుంది. ఆ తర్వాత ఏమైంది? ప్రేమ పెళ్లి విషయంలో ఆదిత్య, కడలి ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు అన్నదే ఈ మూవీ కథ.



హీరోయిన్ బుగ్గలు గిల్లిన అభిమాని

కన్నడ అగ్ర హీరోయిన్ రచితా రామ్‌కు చేదు అనుభవం ఎదురైంది. సెల్ఫీ దిగడానికి వచ్చిన అభిమాని ఆమె బుగ్గలు గిల్లాడు. సాండల్‌వుడ్‌లో మోస్ట్ బిజీయెస్ట్ హీరోయిన్‌గా కొనసాగుతోంది రచితారామ్. ఈ ఏడాది ఇప్పటికే ఈ ముద్దుగుమ్మ కథానాయికగా నటించిన మూడు సినిమాలు రిలీజయ్యాయి. తెలుగు, తమిళ భాషల్లో సినిమాలు చేసింది. రజనీ కాంత్ కూలీలో విలన్ పాత్రలో అదరగొట్టింది. ప్రస్తుతం చిరంజీవి కాకా సినిమాలో నెగెటివ్ క్యారెక్టర్‌లో కనిపించబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

తేలిపోయిన.. సిగ్మా



తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ దర్శకత్వంలో సందీప్ కిషన్ హీరోగా రూపొందిన సిగ్మా చిత్రం.. బాక్సాఫీస్ వద్ద తేలిపోయింది. తెలుగుతో పాటు తమిళ భాషల్లో కలిపి శుక్రవారం రోజు ఈ సినిమాకు కేవలం రెండు కోట్ల నలభై మూడు లక్షల కలెక్షన్స్ మాత్రమే రాబట్టింది. తెలుగు వెర్షన్ కోటి మార్కును కూడా టచ్ చేయలేకపోవడం బాక్సాఫీస్ వర్గాలను విస్మయపరుస్తోంది.ఈ మూవీలో ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటించింది.ప్రీమియర్స్ నుంచే సిగ్మా సినిమాకు నెగెటివ్ టాక్ రావడంతో ఆ ఎఫెక్ట్ కలెక్షన్స్‌పై పడింది. తెలుగులో కోటి మార్కును కూడా టచ్ చేయలేకపోయింది. తెలుగు, తమిళ భాషల్లో కలిపి ఓవరాల్‌గా మొదటిరోజు రెండు కోట్ల నలభై మూడు లక్షల వసూళ్లను ఈ మూవీ రాబట్టింది. తమిళ వెర్షన్‌కు కోటి నలభై తొమ్మిది లక్షలు రాగా...తెలుగులో 92 లక్షల కలెక్షన్స్ వచ్చాయి. శుక్రవారం రిలీజైన తెల్లకాగితం, డోంట్ ట్రబుల్ ది ట్రబుల్ కంటే సిగ్మా మూవీకి తక్కువ కలెక్షన్స్ రావడం ట్రేడ్ వర్గాలను విస్మయానికి గురిచేస్తోంది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.